LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

సంపాదకీయం

D.R. UTTHAMA DAYS INN

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- ప్రతి సోమ, గురు, శనివారాల్లో వివిధ రకాల అంతర్జాతీయ రుచుల సమ్మేళనంతో బఫే డిన్నర్ - 7.30 నుంచి 10.30 గంటల వరకు కేవలం 99 రూపాయలకే.
- ప్రతిరోజూ వెజ్, నాన్‌వెజ్ ఐటమ్స్‌తో బఫే డిన్నర్ మరియు లంచ్.
- రాత్రి 11.30 గంటల తర్వాత మిడ్‌నైట్ బిర్యానీ, సాఫ్ట్‌డ్రింక్స్ మరియు ఐస్‌క్రీమ్‌తో - కేవలం 85 రూపాయలకే.

టేబుల్‌ను ముందుగానే రిజర్వ్ చేసుకోండి.

Phones : 317777 - 10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 72 సంచిక : 8 23.2.2001 శుక్రవారం 12 పేజీలు వెలిపతి : రూ.2.00లు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

చంద్ర ప్రతాపం తెలిసి వచ్చింది!

గిద్దలూరు, బద్వేలు ఉప ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్ పూర్తిగా విఫలమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒత్తిడికి, వ్యూహానికి ఒక్క ఎలక్షన్ కమిషనే కాదు - ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సైతం చిత్తయి పోయింది.

ఈ వార్త వ్రాసే సమయానికి ఈ రెండు స్థానాలలో ఓట్ల లెక్కింపు జరగలేదు. కాని ఫలితం పట్ల మాత్రం ఎవరిలోనూ సందేహం లేదు. రెండింటిలోనూ పచ్చజెండా రెపరెప తథ్యం. అందుకు విరుద్ధంగా ఫలితం వస్తే మాత్రం మరొక ప్రపంచ వింత అవుతుంది. తెలుగుదేశం వాదులే కాదు - కాంగ్రెస్ నేతలూ పోలింగ్‌రోజే ఆశలు వదిలేశారు. చంద్రబాబు మహిమ అంటే ఇదీ!

ప్రపంచ బ్యాంక్ అప్పులతో నెట్టుక రావాలన్నా ఈ నిరూపణ చాలా చాలా అవసరం. అందుకోసం ఆయన అన్ని కట్టుబాట్లు త్రెంపేసుకున్నారు; అన్నీ ప్రజాస్వామిక పద్ధతులకూ నీరొదిలేశాడు. గెలవాలి - అది ఎట్లయినా సరే - అన్నదొక్కటే లక్ష్యం!

పోలింగ్‌లో ఇంతటి దౌర్జన్యాలు చూసి ఎరుగం!

ఫలితం - బద్వేలులో జరిగిన అరాచకత్వం. ఈ నియోజక వర్గం వుండేది కడప జిల్లాలో! కడప - వైఎస్ రాజశేఖరరెడ్డి స్వంత జిల్లా! అక్కడ ఆయన పట్టు ఎటువంటిదో ప్రపంచానికంతటికీ తెలుసు. మొసలిని - అది వుండే నీళ్లలోనే నిర్వీర్యం చేయడమంటే మాటలు కాదు. కాని చంద్రబాబుకు ఏదీ అసాధ్యం కాదు.

జిల్లా ఎస్పీ నిజాయితీపరుడు; అందుకని అతడ్ని పక్కకు తప్పించేశారు. తను చెప్పుకింద తేలువలె పడివుండే మరొక అధికారిని స్పెషల్ డ్యూటీపై నియమించారు. అతగాడు - ముందు వైఎస్‌ను హౌస్ అరెస్ట్ చేశాడు. తెలుగుదేశం బలంగా వుండి, రిగ్గింగ్ జరుపుకొనే వీలుండే ఏ గ్రామంలోకి పోలింగ్ సమయంలో ఒక్క కాంగ్రెస్ నేత కూడా రావడానికి వీలు లేకుండా కట్టడి చేశారు. పోలింగ్ ఏజంట్లుగా వుండడానికి సిద్ధపడి వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఊరి మొదట్లోనే పోలీసులు నిలేశారు. లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందనే నెపం చూపి కార్లలో నుంచి క్రిందకు దింపి, వెనక్కు పంపేశారు. తెగించి గ్రామంలోకి వెళ్లిన ముద్దు కృష్ణమ నాయుడు వంటి వారికి భయంకరమైన చేదు అనుభవాలు ఎదురైనాయి. పోలీసు సమక్షంలోనే తెలుగుదేశం కార్యకర్తలు ఆయన్ను క్రిందపడద్రోసి, కాళ్లతో తన్నారు.

ప్రత్యర్థుల ఆనవాలు దొరకకుండా చేసి స్వేచ్ఛగా ఓట్లు గ్రుద్దుకున్నారు. తమ గ్రామాలలో తాము ఓట్లు వేసే పరిస్థితి కల్పించమని దళితులు, మహిళలు ఎన్నిక తేదీకి ఒక వారం ముందే ఎన్నికల కమిషన్‌కు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. కనీసం రీ పోలింగ్ జరిపించమని అడిగినా వారు విన్పించుకోలేదు. చంద్రబాబు ఆదేశాలకు భిన్నంగా వ్యవహరించే ధైర్యం ఒక్క అధికారికి లేకుండా పోయింది.

ఎన్నికలలో రిగ్గింగ్‌లు, దౌర్జన్యాలు మామూలే; కాని మరీ ఇంత నగ్నంగా, వికృతంగా పోలింగ్ ప్రక్రియను అపహాస్యం చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని సమాధి చేయడం మాత్రం ఎప్పుడూ జరగలేదు.*

కాంగ్రెస్ కొంప కొల్లేరే!

సీడబ్ల్యూసీ పదవుల ఎంపిక రాష్ట్ర కాంగ్రెస్‌లో కల్లోలం రేపుతున్నది. అసలు నేతలు సైలంట్‌గా వుండిపోతున్నప్పటికీ క్రింది స్థాయిలో మాత్రం నిరాశానిస్పృహలు ఆవరిస్తున్నాయి; అవి ఆగ్రహావేశాలుగా వ్యక్తమౌతున్నాయి. చంద్రబాబు వంటి మేరు పర్వతంతో ఢీకొని పార్టీని బ్రతికించ వలసిన పరిస్థితులలో వంట్లో వూపిరి లేనివారికి, పార్టీ పట్ల చిత్తశుద్ధి లేని వారికి పెద్ద పీట వేయడం దుర్మార్గమని ప్రతి ఒక్కరూ ఆక్రోశిస్తున్నారు. సరోజిని పుల్లారెడ్డి, చింతామోహన్‌లకు సీడబ్ల్యూసీలో స్థానం కల్పించడం పట్ల మొలకెత్తిన నిరసన రాష్ట్రకాంగ్రెస్‌ను ఎక్కడికి నడిపిస్తుందో బోధపడడం లేదు.

కేంద్ర నాయకత్వం ఇక ఎప్పటికీ వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోలేదన్న నిశ్చయానికి వచ్చేస్తున్నారు పలువురు. దాని ఫలితం - పార్టీ నుంచి పలసలు. మాజీ ముఖ్యమంత్రి భవనం వెంకట్రామిరెడ్డి దీనికి బోణీచేశారు. రామ్‌విలాస్ పాశ్వాన్ ఇటీవల ప్రారంభించిన కొత్త పార్టీలో చేరబోతున్నారాయన. రాష్ట్రంలోని పలువురు దళిత రాజకీయవాదులతో ఆయన మంతనాలు జరుపుతున్నారు. వారందరినీ పార్టీ నుంచి బయటకు తీసుకవెళ్లాలన్నది భవనం సంకల్పం.

మాజీ మంత్రి, గోదావరి జిల్లా వెనుకబడిన తరగతులలో మంచి ఫాలోయింగ్ కల్గిన కాంగ్రెస్ వాది - సంగీతం వెంకటరెడ్డి నేషలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. శరద్ పవార్ నేతృత్వంలోని ఈ పార్టీలో చేరబోయే సంఖ్య ప్రబలంగానే వుండబోయేట్లుంది.

***

సీడబ్ల్యూసీ నియామకాల పట్ల తెలుగుదేశం నేతలలో మాత్రం మహదానందం వ్యక్తమౌతున్నది. చంద్రబాబు నాయుడు తమ అంతరంగిక సంభాషణలలో ఈ నియామకాల పట్ల చాలా చులకనగా మాట్లాడుతున్నారు. వారి ఛీఛీఐ గద్దె బాబురావు వంటి వారు నేరుగా పత్రికా ప్రకటనలు చేసి మరీ గేలిచేస్తున్నారు.

ఢిల్లీ పెద్దలచెవికి ఇవేవీచేరవా?*

ఈ ఎన్నికల్లో గెలవక తప్పని పరిస్థితి అయినది! తన పట్ల, తన ప్రభుత్వం పట్ల ప్రజలలో ఎంత మాత్రం వ్యతిరేకత ఏర్పడలేదని నిరూపించుకోకుంటే - రాబోయే మూడున్నరేళ్లు ప్రభుత్వం నడపడం కష్టం. కరెంట్ ఛార్జీలు ఇంకొంచెం పెంచాలన్నా,

• థాయిలక్స్ ఫీడ్స్ • THAILUXE • థాయిలక్స్ ఫీడ్స్ • THAILUXE • థాయిలక్స్ ఫీడ్స్ • THAILUXE •

రొయ్యల రైతులకు శుభవార్త

రొయ్యల మేత తయారీలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన

లక్స్ ఎంటర్‌ప్రైజెస్ తైవాన్ వారి

థాయిలక్స్ బ్రాండ్

ISO 9002



స్కాంపీ ఫీడ్



మొట్టమొదటిసారిగా భారతదేశంలోని రొయ్యలరైతులకు అందుబాటులోకి వచ్చింది.

వివరములకు సంప్రదించండి

దిగుమతిదారులు మరియు భారతదేశంలో ఏకైక అధీకృత పంపిణీదారులు

థాయిలక్స్ ఫీడ్స్

REGD. OFFICE:
7-I-36, కావుబీధి, కోవూరు,
నెల్లూరు జిల్లా - 524 137
ఫోన్ : 08622-71575

MARKETING OFFICE:
16-3-521, రామూర్తినగర్,
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ప్రక్కన,
నెల్లూరు, ఫోన్:98491-57734

మా వద్ద లభించు ఇతర ఇంపోర్టెడ్ ఉత్పాదనలు:
Thailuxe Tiger Feed, TEA-SAPONIN, TEA-SEED POWDER, ZEOLITE

మండలాల వారీగా ఏకైక అధీకృత డీలర్‌షిప్‌లకై సంప్రదించండి.

యం. సుబ్బారామిరెడ్డి - Proprietor

• థాయిలక్స్ ఫీడ్స్ • THAILUXE • థాయిలక్స్ ఫీడ్స్ • THAILUXE • థాయిలక్స్ ఫీడ్స్ •

"బదలీ చేస్తానంటే భయపడను- నా పద్ధతి మాత్రం మార్చుకోను"

ఎస్పీ గారితో ప్రత్యేక ఇంటర్వ్యూ!

రాతి మెత్తనైతే గుర్రం మూడు కాళ్ల మీద కుంటుతుంది; సమర్థుడైతే కుంటి గుర్రం కూడా పంచ కళ్యాణి వలె దౌడు తీస్తుంది! నెల్లూరు జిల్లా పోలీసు యంత్రాంగంలో ఇప్పుడు జరుగుతున్నదదే! ఎస్పి కొత్తకోట శ్రీనివాసరెడ్డి పదవి చేపట్టి గట్టిగా నాలుగు నెలలు కూడా నిండలేదు. కాని ఇంత స్వల్ప కాలంలోనే జిల్లా ప్రజలం దరికి అభిమానపాత్రుడై పోయాడాయన. ఆయనేమి అద్భుత మహిమలు ప్రదర్శించడం లేదు; తాంత్రిక విద్యలు నేర్వలేదు. కేవలం తను చేయాల్సిన పనిని చిత్త శుద్ధితో చేస్తున్నాడాయన దానికి జిల్లా పోలీసు వ్యవస్థలో మార్పు, కొట్టొచ్చినట్లు కన్పడి పోతున్నది. పోలీసు అధికారికి ఉండవలసిన కనీస అర్హతలు - నిజాయితీ, నిర్భీతి, నిష్కాపట్యం. అవి మూడూ శ్రీనివాసరెడ్డిలో పుష్కలంగా వున్నాయి. వీటన్నిటికీ మించి ఏదో చేయాలనే తపన వుంది. దానితో ఆయన దినచర్య సమస్తం జిల్లా వ్యాప్త సంచలనంగా మారిపోతున్నది. ఈ రోజు ఎస్పి గారు ఏమి చేశారు, ఎవరిపైన కన్నెర్ర చేశారు అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చకు వస్తున్నాయి.

ఐపిఎస్ అధికారులు సమర్థులైతే, దాని ప్రభావం ప్రజలపై ఎంత ప్రగాఢంగా వుంటుందో ఢిల్లీలో కిరణ్‌బేడి నిరూపించారు. ఆ కోవలోకి వచ్చే వ్యక్తి - శ్రీనివాసరెడ్డి. ఆయన తీసుకొనే ప్రతి నిర్ణయం, చేపట్టే ప్రతి చర్య ప్రజలలో



పోలీసు వ్యవస్థపై విశ్వాసం పెంచుతున్నాయి. ఎస్పి కార్యాలయం సాధారణ ప్రజలతో కిటకిట లాడిపోతున్నది. ఏ సమస్య వచ్చినా నేరుగా ఎస్పిని కలవడానికి వెనుకాడడం లేదు. వెళ్లిన ప్రతి ఒక్కరు తమకు న్యాయం జరిగిందనే సంతృప్తితో మెను తిరుగుతున్నారు. ఇంత స్వల్ప వ్యవధిలో ఇంతగా జనం నమ్మకాన్ని పొందగల్గడం అదృష్టం. జిల్లాలో సంచలనాలకు కేంద్ర బిందువుగా మారిన ఎస్పి గారి పని తీరు - ఆయన ఆలోచనా రీతులు పాఠకులకు పరిచయం చేసి సంకల్పంతో, ఆయనతో ఒక చిరు ఇంటర్వ్యూ నిర్వహించాము. జమీన్‌రైతు ప్రతినిధి అల్లూరు రహీం జరిపిన ఆ మాటల ముచ్చట్లు ఇవీ-

ఎస్పిగారి చుట్టూ విస్తృతమైన భద్రతా వలయం వుంది. అరడజను మంది అంగరక్షకులు అనుక్షణం కళ్లలో ఒత్తులు వేసుకొని కాపాడుతుంటారాయన్ని; ఇంటి దగ్గర కూడా చీమ దూరను సందు ఇవ్వని కాపలా! పోలీసు అధికారే పోలీసు పహారాలో గడపడానికి కారణం - ఆయనలోని కరకుదనం!

1994లో ఐపిఎస్‌కు సెలక్టయిన శ్రీనివాసరెడ్డి - ట్రైనీగా వరంగల్‌లో పనిచేసిన ఏడు నెలల కాలంలోనే రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల కళ్లలో పడ్డాడు. బోధన్, కామారెడ్డిలలో ఎఎస్పీగా పని తీరును పరిశీలించిన తర్వాత - ఆయనపై నమ్మకం కుదిరి మెదక్ జిల్లాకు

కొరవ 12వ పేజీలో

నెలుగుడు

* కలెక్టర్ గారూ - కన్నెర్ర చేసి లాభం లేదు; కళ్లు తెరవండి !

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ గారికి మాపై వచ్చేంత కోపం ముంచు కొస్తున్నట్లుంది. కరకరలాడి పోతున్నారు. గత రెండువారాలుగా మేము చేసిన వ్యాఖ్యలు ఆయన్ను కష్టపెట్టాయి. "నేను ఎంతో కష్టపడి పనిచేస్తుంటే ఇట్లా విమర్శిస్తున్నా" రేమిటని మండి పడుతున్నారాయన. సిఆర్‌పిసి చట్టం క్రింద జమీన్‌రైతుపై చర్య తీసుకొనే వీలుందేమో చూస్తున్నారట.

ఐఎఎస్ చదివిన వ్యక్తి ఇంత సలీసు ఆలోచనలు చేయడం ఆశ్చర్యకరం. ఐఎఎస్, ఐపిఎస్ డిగ్రీలు కేవలం చదువుల పట్టాలు కాదు. వాటిని అభ్యసించే వారిలో పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం అందించే ఉన్నత విద్య అది. వ్యక్తిత్వ పరిణతికి ప్రథమ సంకేతం ఆత్మ విమర్శ. తన తప్పు తాను తెలుసుకోవడానికి, సరిదిద్దుకోవడానికి ఆత్మశోధన ఎంతో అవసరం. తమకు తామూగా గ్రహింపుకు రాని తప్పులు ఇతరులు ఎత్తి చూపినప్పుడైనా గుర్తించడం ఉన్నత సంస్కారవంతుల లక్షణం. సగటు మనుషులలోనే ఈ సంస్కారం అభిలషిస్తాం మనం! ఐఎఎస్ చదివిన వారిలోనూ అది ఉండాలని కోరుకోవడంలో తప్పులేదు.

కాని మన కలెక్టర్ గారిలో ఆ సంస్కారం లోపించినట్లుంది. "పక్షుల జాతర చేయడం వీరమా, దానికి వచ్చు సీరో చక్రవర్తితో పోల్చడమా" అని బాధపడుతున్నా రాయన. నిజమే - పక్షుల పండుగ చేసుకోవచ్చు; కాని దానికి సమయం, సందర్భం వుండాలి కదా! పరిమితులూ వుండాలి. గుజరాత్ భూకంపం ఫలితంగా యావత్ దేశంలో ఉత్సవాలు నిర్వహించిన సమయం ఇది; ఇప్పుడా మనం విహారయాత్రలతో వినోదించ వలసింది? జిల్లాలో కరవు

డోలేంద్ర

తీవ్రత ఒకవైపు, ధాన్యం కొనేదిక్కులేక మరొకవైపు రైతాంగం అల్లాడిపోతున్నది; వారిని గాలికి వదిలేసి పక్షంరోజులు పక్షుల పేరుతో కాలక్షేపం చేయడం కలెక్టర్ చేయవలసిన పనికానే కాదు.

ఈ ఉత్సవాల కోసం నెల్లూరు మునిసిపల్ శానిటరీ సిబ్బందిని; అధికారులను సూళ్లూరుపేటకు తరలించారు. అక్కడ పనికి, మునిసిపల్ సిబ్బందికి సంబంధమేమిటి? ఈ అలుసు చూసుకొని మునిసిపల్ అధికారులు బొత్తిగా తమ పనులకు ఎగనామం పెట్టేశారు. దానితో టౌన్‌లో పారిశుధ్యం నశించి అతిసార

కొరవ 11వ పేజీలో

అశ్రుతర్పణం



నాగులపాటి వరదారెడ్డి గారు

ప్రొప్రయిటర్

రెడ్డి అండ్ రెడ్డి : నెల్లూరు, హైదరాబాదు

మా ఇంటి వెలుగు, కంటిదీపం

నాగులపాటి వరదారెడ్డి గారు

(ప్రొప్రయిటర్, రెడ్డి అండ్ రెడ్డి :: నెల్లూరు, హైదరాబాదు)

17.2.2001 తేది శనివారం పరమపదించారు.

వారి ఆత్మకు చిరశాంతి కల్గాలని ప్రార్థిస్తున్నాము.

ఎన్. హజరత్తమ్మ - భార్య

రవి - కుమారుడు : రేవతి - కోడలు

మల్లికార్జునరెడ్డి - అల్లుడు : సరస్వతి - కుమార్తె

సురేంద్రనాథ్ రెడ్డి - అల్లుడు : తనూజ - కుమార్తె

అఖిల, సౌమ్య, వరుణ్, రాహుల్, రాజీవ్

మనుమలు, మనుమరాళ్లు

ఎక్కడికి పోయినట్లు ఈ డబ్బు?

రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ పరికించి చూస్తే ఆంధ్రుల భవిష్యత్తు ఏమి కానున్నదో అన్న భయం కల్గుతున్నది. బడ్జెట్‌లోని అంకెలన్నీ అప్పుల చిట్టాలే. ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం పెట్టే ప్రతి రూపాయి ఖర్చుకు ఏదో ఒక ఆర్థిక సంస్థ వాకిట ముందు చిప్ప పట్టుకుని దేహీ అనడం తప్ప తాము చేయగల్గింది ఏదీ లేదని తేల్చి చెప్పాడు ఆర్థిక మంత్రి.

ఈ యేడాది మొత్తం బడ్జెట్ పరిమాణం 35823కోట్లు; అందులో 25,500 కోట్లు కేవలం జీతాలు, నిర్వహణ ఖర్చులకే సరిపోతున్నది. అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించింది కేవలం 8991 కోట్లు మాత్రమే. అయితే ఈ సొమ్మును ప్రభుత్వం తన ఆదాయ వనరుల నుంచి కేటాయించడంలేదు. ఇందులో 8429 కోట్లు అప్పు తెచ్చి అభివృద్ధి పనులు చేపడతామని ప్రకటించాడు ఆర్థిక మంత్రి. రాష్ట్ర చరిత్రలోనే కాదు, ప్రపంచ చరిత్రలోనే ఏ ప్రభుత్వం కూడా తన మొత్తం ప్రణాళికా వ్యయం అప్పుల ఆధారంగా అంచనా వేయడం జరిగివుండదు; ఇక ముందు జరగదు.

ఈ ప్రణాళికా వ్యయంలోను అభివృద్ధి పనులు ఏవీ లేవు. కొత్తగా ఒక సీటిపారుదల ప్రాజెక్ట్ కాని, విద్యుత్ కర్మాగార నిర్మాణం కాని తలపెట్టలేదు ప్రభుత్వం. కరెంట్ ఛార్జీల విషయంలో విద్యుత్ సంస్థకు ఇవ్వవల్సిన 1626 కోట్లు అభివృద్ధి కార్యక్రమంగా చూపించారు. ఛార్జీల సబ్సిడీ అభివృద్ధి ఎట్లా అవుతుందో ఆర్థిక మంత్రికే తెలియాలి. ఇప్పటికే అమలు జరుగుతున్న తెలుగు గంగ వంటి ప్రాజెక్టులను మాత్రం బడ్జెట్‌లో ప్రస్తావించారు. వీటికి కేటాయించిన డబ్బు వాటిలో పని చేసే వుద్యోగుల జీతాలకు, పాత బిల్లుల చెల్లింపులకు సరిపోతుందే తప్ప ప్ర ెక్టులు పూర్తి చేయడానికి పనికి రాదు.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా వచ్చిన నాటినుంచే ప్రాజెక్ట్‌ల నిర్మాణం మర్చిపోయారు ఆంధ్రులు; అందువల్ల అది పెద్దగా చెప్పుకోదగిన సమస్య కాదు. ప్రతి ఒక్కరికి కలవరం కల్గిస్తున్న సమస్య - అప్పుల పెరుగుదల. అయన పదవిలోకి వచ్చిన సంవత్సరం (94-95)లో రాష్ట్ర అప్పుల భారం కేవలం 11670 కోట్లు. ఆ సంఖ్య ఇప్పుడు 44వేల కోట్లకు పెరిగింది. అంటే గత ఏడేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం 32వేల కోట్ల అప్పు చేసిందన్న మాట. ఇంత అప్పు చేసి వీరు సాధించిన అభివృద్ధి ఏమిటి అన్న ప్రశ్నకు సమాధానం లేదు. ఈ డబ్బు సక్రమంగా వాడివుంటే రాష్ట్రంలో తెలుగుగంగ, ఇచ్చంపల్లి, శ్రీరాంసాగర్, తుంగభద్ర, పులిచింతల వంటి ప్రాజెక్ట్‌లన్నీ పూర్తి అయివుండేవి. మొత్తం ఆంధ్ర దేశంలో ఒక్క ఎకరా బంజరు భూమి లేకుండా నీటి పారుదల సౌకర్యం కల్పించి వుండవచ్చు కాని ప్రజలకు ఇబ్బంది కలిగించేవి. మన పచ్చ 24 గంటలు పరఫరా ఇచ్చినా కరెంట్ మిగిలి పోయేటన్ని కొత్త కర్మాగారాలు కట్టి వుండవచ్చు కాని చంద్రబాబు అటువంటి పనులు ఏవీ చేయలేదు. కాని 32వేల కోట్ల అప్పు మాత్రం పెరిగింది. ఇంతేకాదు ఆయన ముఖ్యమంత్రి అయ్యే నాటికి రాష్ట్ర ప్రభుత్వ పన్నుల రాబడి 9197 కోట్లు; ఇప్పుడు ఏడాదికి 19,817

జమీన్‌రైతు

కోట్లు పన్నుల రూపేణా ప్రభుత్వ ఖజానాకి వచ్చి చేరుతున్నాయి. సంవత్సరానికి 10వేల కోట్ల అదనపు రాబడి వున్నప్పుడు ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ ఎంత ఆరోగ్యకరంగా వుండాలి? కాని మన ప్రభుత్వం దివాలా తీసి వుంది.

ఏమిటి ఈ విచిత్ర పరిస్థితి? ఎక్కడికి పోతున్నది ఇంత డబ్బు? వేల కోట్ల రూపాయలు పనుల రూపంలో దండి, అప్పులు తెచ్చి వీరు చేస్తున్న అభివృద్ధి ఏమిటి? ఈ ఏడాది అప్పులపై వడ్డీ చెల్లింపు లకు 5146 కోట్లు కేటాయించారు. అంటే రాను రాను కొత్తగా తెచ్చే అప్పులు, పాత వడ్డీ కట్టడానికి మాత్రమే సరిపోతుందన్న మాట. మరి కొంత కాలం గడిస్తే కేవలం వడ్డీ కట్టడానికి అప్పులు చేయ వల్సిన పరిస్థితి ఏర్పడడం ఖాయం.

ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో ప్రభుత్వం అనుసరిస్తున్న ధోరణులు ప్రజలకు చేటు తెచ్చేవిగా తప్ప మంచి చేసేవిగా కన్పడడం లేదని ఈ బడ్జెట్ చూస్తే అర్థమైపోతుంది. అయినా చంద్రబాబు తన తప్పు అంగీకరించే ధోరణిలో లేరు. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న మొండి పట్టుతో వున్నాడాయన. ఈ మొండితనం వల్ల నష్టపోతున్నది ప్రజలు మాత్రమే. రాష్ట్ర ప్రభుత్వం తన ఆర్థిక విధానాలు ఒకసారి సమీక్షించుకొని, తగిన జాగ్రత్త చర్యలు చేపట్టకపోతే ఆంధ్రప్రదేశ్ అప్పుల పూబిలో కూరుకపోతుంది. ఆ తర్వాత పగచి ప్రయోజనం వుండదు. *

జమీన్‌రైతు

23.2.1951

పేజీలు:12 వెల: 0-3-0

మద్రాసు రాజీ సంప్రదింపులు

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ నిర్మాణంలో ఐక్యతా సాధనకు జరిగిన రెండవ ప్రయత్నం కూడా సఫలం కాలేదు. ఈ వారంలో అప్రయత్నంగా సంభవించిన రంగా, గోపాలరెడ్డి గారల సమావేశం నేటి ఆంధ్ర రాజకీయ గమనాన్ని పూర్తిగా మార్చి వేయగలదని ఆశించిన వారందరికీ ఆశాభంగమే మిగిలింది. అసలు సామరస్య కృషికి సరైన వాతావరణం లేకుండా ప్రయత్నం జరగడమే ఈ మద్రాసు సమావేశం విఫలం కావడానికి ముఖ్య కారణం. రాజీ ఏ ప్రాతిపదికపై జరగాలన్న విషయంలో రంగాగారు, ముందు కోర్టులోని దావాలు ఉపసంహరింపబడాలని, ఒక వంక జిల్లాల వెంబడి ప్రచారానికి పర్యటనలు సాగిస్తూ, మరొక వంక రాయబారాలంటే కుదరదని అన్నారట. గోపాలరెడ్డి గారు కూడా దీనికి ఒప్పుకొని, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక గూడా, అన్ని ఎన్నికలు పూర్తయిన తర్వాతనే జరగాలని తాను కోరుతున్నట్టు, ఎవరైనా తనడిగితే గుంటూరు, కోర్టులలో వుండే ఇతర స్థానాలు ఫలితాలు ప్రకటింపబడే వరకు, అధ్యక్ష ఎన్నిక జరపకూడదని చెప్పగలనని కూడా గోపాలరెడ్డి గారన్నారట. అధ్యక్షుడుగా రంగా వుండడం, ఆయనకు విశ్వాస పాత్రుడైన వ్యక్తి ప్రధాన కార్యదర్శిగా వుండడం తనకు సమ్మతమని గోపాలరెడ్డి గారు వెలిబుచ్చారట.

కమ్యూనిస్టు పెద్దయ్య అరెస్ట్

రెండు సంవత్సరాలుగా అండర్ గ్రౌండ్‌లో వుండి, జిల్లాలోని అనేక దౌర్జన్యాలకు కారకుడైన లేగుంటపాడు కమ్యూనిస్టు స్వర్ణ పెద్దయ్యను 21తేది తిరుపతిలో అరెస్ట్ చేశారు. 12తేది గూడూరు సబ్‌జైలు నుండి తప్పించుకొని పోయిన పాల్ 21తేది కోవూరు సర్కిల్ కాళ్లమీద బడగా, అరెస్ట్ గావించినట్టు తెలుస్తున్నది.

నెల్లూరు ముచ్చట్లు

అధికారవర్గం

గువ్వలవెంకటరెడ్డి: వీరు అడిషనల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేటుగా పని చేసి దేముడికి తప్ప మరెవ్వరికి లొంగకుండా మూడు కళ్లున్న భగవంతుడు సిఫార్సు చేసినా చెవి మొగ్గకుండా, నీకారసైన పెద్ద మనిషి అనిపించుకొన్న

50 పైళ్ల క్రితం

చాదస్తుడు ఈ రెడ్డి ఒక్కడే. ఈ విగ్రహానికి గజకర్ణ, గోకర్ణ విద్యలు తెలియవు. టక్కు బిక్కు ఎరుగడు. మన, తన పెద్ద చిన్న అతని నిఘంటువులో లేవు. జిత్తులు తంత్రాలు అతని పరిచయంలో వుండవు. అందువల్లనే ఈ స్థిక్టు ఆఫీసరు, మహాప్రళయ లంచాల ప్రవాహంలో ఈదలేక డింక కొట్టాడు.

కబాస్ వెంకన్న

వెంకటరెడ్డి గారికి బదులు వెంకన్న గారికి బదులు వెంకన్న గారిని

తొరవ 10వ పేజీలో

జనవాణి

ఇదేమి ట్రాఫిక్ వ్యూహం సార్

జమీన్‌రైతు ఫిబ్రవరి 9తేది సంచికలో నెల్లూరు టౌన్‌లో కొత్త హాలుకు ఎదురురోడ్డున్నా, నెహ్రూ రోడ్డు నుంచి ట్రంకురోడ్డును కలిపే అడ్డరోడ్డును మూసివేయడాన్ని ఆక్షేపించారు. మీరు వ్రాసినట్లు దీనివల్ల ప్రజాపయోగం సున్నా, ప్రజలకు ఇబ్బంది. పోలీసు వారి వుద్దేశ్యంలో టౌన్‌లో తూర్పు, పడమరలకు నేరుగా దార్లు వుండకూడదన్నట్లు తోస్తుంది. శివప్రియ హోటల్ వద్ద కూడా ట్రంకురోడ్డుదాటి తూర్పు, పడమరలకు ప్రయాణించటానికి వీలు లేకుండా చేశారు. ఈ ఏర్పాట్ల వల్ల ట్రంకురోడ్డు మీద రద్దీ పెరుగుతుందే గాని తగ్గదు. ఈ నిర్ణయాలు పోలీసు వారికి సౌకర్యంగా వుండవచ్చు కాని ప్రజలకు ఇబ్బంది కలిగించేవి. మన ప్రభుత్వ యంత్రాంగాల ఆలోచన ఎప్పుడూ ఇంతే గదా? ఏ వాహనమైనా రోడ్డు నుంచి ఎంత తొందరగా వైదొలిగితే అంత మంచిదనేది ట్రాఫిక్ ఇంజనీరింగ్ సిద్ధాంతం. కాని ఇప్పటి పోలీసు ఏర్పాట్ల వల్ల మూడు నిమిషాల్లో రోడ్డు దాటవలసిన వాహనం పది నిమిషాలపైనే రోడ్డు మీద వుంటుంది.

నెల్లూరు ఇంజనీర్ కోదండరామిరెడ్డి

శాస్త్రజ్ఞుల బాధ్యత

భారతదేశంలో పలువురు ప్రతిభావంతులైన శాస్త్రజ్ఞులున్నారు. కాని గుజరాత్‌లో వచ్చిన భూకంపాన్ని ముందుగా పసిగట్టలేక పోయారు. దీని మూలంగా వేలాది మంది విగత జీవులయ్యారు. అమెరికాలో భూభౌతిక కేంద్రం వారు తెలియజేసేంత వరకు భూకంప తీవ్రతను మనదేశ భూగర్భ శాస్త్రవేత్తలు తెలుసుకోలేక పోవడం దారుణం. ఇప్పటికైనా ప్రభుత్వం, శాస్త్రవేత్తలు మేలుకొని భవిష్యత్తులో భూకంపాలు సంభవించే అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనే దిశగా పురోగమించాలి.

కుల్లూరు *ఎన్.కృష్ణప్రసాద్*

మనుషులు మారాలి

ఫిబ్రవరి 14తేది ప్రేమికుల దినోత్సవం రోజు కర్నూలుకు చెందిన ప్రేమికులు స్వప్నకుమారి, షాజహాన్ పెద్దలు తమ పెళ్లికి ఒప్పుకోక పోవడంతో ఆత్మహత్య చేసుకొన్నారు. మానవ

తొరవ 10వ పేజీలో

జై వాసవాంబ జై వాసవాంబ జై వాసవాంబ

నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య సోదర, సోదరీమణులకు విజ్ఞప్తి

త్వరలో జరుగబోవు నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య సంఘ ఎన్నికలలో **అధ్యక్ష పదవికి నేను పోటీ చేయుచున్నాను.** ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పై ఎన్నికలలో పాల్గొని నాకు ఓటువేసి అఖండ విజయం చేకూర్చవలసిందిగా ప్రార్థించుచున్నాను.

నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయగలనని, అందరికీ అందుబాటులో వుండగలనని మనవి చేయుచున్నాను.



వాకాటి తిరిపాలు

కోవూరు :: నెల్లూరు జిల్లా

"క్యాష్" ఇస్తేనే ప్రమోషన్‌లు

జిల్లా పంచాయతీ అధికారి విచిత్రలీలలు

జిల్లా పంచాయతీ అధికారి యధేచ్ఛగా తన అవినీతి కార్యకలాపాలను కొనసాగిస్తూనే వున్నారు. ఇటీవల పంచాయతీ కార్యనిర్వహణాధికారుల ప్రమోషన్లకు సంబంధించి ఒక సీనియారిటీ లిస్టును జిల్లా పంచాయతీ అధికారి ప్రకటించారు. దీనిలో పేర్లున్న వరునను బట్టి ప్రమోషన్లు ఇవ్వాల్సి వుండగా అందుకు భిన్నంగా ఈ పోస్టులకు వేలం పాట పెట్టినట్టున్నారు.అధిక మొత్తం చెల్లించిన వారిని స్వయంగా హైదరాబాద్‌కు తీసుకెళ్లి, సీనియారిటీ ప్రక్కన పెట్టి, పోస్టింగు లిప్పించారు. సహజంగా 45ఏళ్ల వయస్సు దాటిన వారికి 145 జి.ఓ ప్రకారం అకౌంటెంట్ టెస్ట్ పాస్ కాకపోయినా సీనియారిటీ ప్రకారం పదోన్నతి కల్పించాలి. లేని పక్షంలో ఆటోమాటిక్ అడ్వాన్సు స్కీం క్రింద ప్రమోషన్ స్కేలు ఇవ్వాలి. ప్రమోషన్ స్కేలు యివ్వమని డివిజన్ పంచాయతీ అధికారి ద్వారా ప్రాపర్ ఛానల్‌లో ప్రయత్నిస్తే, పైసలు తనకివ్వలేదని ఆ ప్రపోజల్స్ బుట్టదాఖలు చేస్తున్నారని పలువురు పంచాయతీ అధికార్లు లబోదిబో మంటున్నారు. తన స్వంత శాఖఅధికారులు, గుమస్తాలు ఏ పని మీద వచ్చినా బరువుపెట్టనిదే డిపిఓ పనిచేయడం లేదట. మెడికల్ లీవు, సరెండర్ లీవు శాంక్షన్ చేయాలన్నా డిపిఓకు లాడ్జి బుక్‌చేసి `వెట్' పార్టీ ఇస్తేగాని పనులు జరగడం లేదట. గబ్బుపట్టి పోతున్న జిల్లా పంచాయతీ కార్యాలయాన్ని సంస్కరించే నాధుడెవరు?

అసెంబ్లీలో గళమెత్తిన వివేకానందరెడ్డి

నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి 22తేది అసెంబ్లీలో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అధ్వాన్న స్థితిలో వున్నాయని విమర్శించారు. సర్కారు దవాఖానాల్లో ప్రజలకు వైద్యం అందడం లేదని, వీటి నిర్వహణ నానాటికీ తీసికట్టు నాగంబొట్లు సామెతను గుర్తుకు తెస్తున్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యం అందని ద్రాక్షపండుగా మారింది. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్తున్నప్పటికి ఆపరేషన్ థియేటర్లలో కనీస సదుపాయాలు లేవన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు సరైన క్వార్టర్స్ లేవు. తగిన వసతి సౌకర్యం లేనప్పుడు మహిళా డాక్టర్లు గ్రామాలల్లో ఎట్లా వుంటారు? పల్లెల్లో వుండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫిజీషియన్ల తోపాటు, ల్యాబ్ టెక్నీషియన్లను ఖచ్చితంగా నియమించాలన్నారు. 373 జి.ఓ ద్వారా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఆస్పత్రుల నిర్వహణ, నియంత్రణ బాధ్యతను వైద్య సలహా సంఘాలకు అప్పగించింది ప్రభుత్వం. వీటికి అవసరమైన నిధులను, వనరులను తమకు తోచిన మార్గాల్లో ఆ సంఘాలనే సమకూర్చుకోమని చెప్పి, ప్రభు[illegible]

కొరవ 1 [illegible]లో



నేదురుమల్లి జనార్దనరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వభారతి అంధుల పాఠశాలలో పండ్లు పంచుతున్న దేవకుమార్ రెడ్డి, కౌన్సిలర్ సుధాకర్, పాఠశాల నిర్వాహకురాలు రాజమ్మ, తదితరులున్నారు.

గ్రీన్‌కంట్రీ "కంత్రీగాళ్లు" అరెస్ట్

గ్రీన్ కంట్రీ ఆగ్రో ప్రొడక్ట్స్ సంస్థ పేరుతో ప్రజలను మోసం చేసి కోట్ల రూపాయలను సంపాదించిన ముగ్గురు మోసగాళ్లను ఐదవ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. 1990లో గ్రీన్ కంట్రీ ఆగ్రో ప్రొడక్ట్స్ పేరుతో మద్రాసులో ఒక కార్యాలయం ప్రారంభించారు. మనుబోలు మండలం కాగితాలపూరు గ్రామం వద్ద కొంత శివాయి భూమిని, మరికొంత పట్టాభూమిని కలిపి 425 ఎకరాలకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. సంస్థలో సభ్యులుగా చేరే వారు 40వేల రూపాయలు డిపాజిట్ చేస్తే అరెకరా భూమిని డిపాజిట్‌దారుల పేరిట రిజిష్టర్ చేయించేవారు. ప్రతి ఏటా 250 కేజీల నాణ్యమైన బియ్యం ప్రతి డిపాజిట్‌దారుడికి చెల్లించాలన్నది అగ్రిమెంట్‌లో షరతు. మద్రాసులో 70 మంది, నెల్లూరులో 30 మందిని సభ్యులుగా చేర్చుకొని వీరి వద్ద లక్షలు దండారు. నెల్లూరు ఎకెనగర్‌లో గ్రీన్ కంట్రీ ఆగ్రో ప్రొడక్ట్స్ పేరుతో కార్యాలయం ఏర్పాటు చేసి రెండు సంవత్సరాల పాటు నాసిరకం బియ్యం ఇస్తూ వచ్చారు. గత రెండేళ్లుగా బియ్యం ఇవ్వక పోవడమే కాదు, వ్రాసిన బాబులకు జవాబు రాక పోవడంతో అనుమానమొచ్చిన సభ్యులు మద్రాసు లోని సంస్థ కార్యాలయాన్ని ఇటీవల ధ్వంసం చేశారు. దానితో నెల్లూరు ఎకెనగర్‌లోని కార్యాలయం కూడా ఎత్తివేశారు నిర్వాహకులు.

నెల్లూరుసంగతులు

మద్రాస్ మారుమూల దాగి జల్సా జీవనం సాగిస్తున్నారు. సుష్మామోడి అనే మహిళ జిల్లా ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదవ పట్టణ ఎస్ఐ విజయ భాస్కర్ మద్రాసు వెళ్లి ఈ కంత్రీ బ్రదర్స్ శ్రీహరి, ప్రసాద్, కృష్ణయ్యలను అరెస్ట్‌చేసి చీటింగ్ కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు.

జాతీయ వ్యవసాయ ప్రదర్శన

ఆచార్య ఎన్‌జిరంగా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మార్చి 1తేది నుంచి 4తేది వరకు వ్యవసాయ ప్రదర్శన నిర్వహించబోతూంది. హైదరాబాద్, రాజేంద్రనగర్‌లోని క్రీడామైదానంలో జరిగే ఈ ప్రదర్శనలో ప్రపంచ వాణిజ్య ఒప్పందానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో తీసుకోవలసిన చర్యలను ప్రదర్శిస్తారు. వీటితోపాటు పంటలు, ఉద్యానవన, పశుపోషణ, చేపలు, రొయ్యలు, గృహవిజ్ఞాన, వ్యవసాయ రంగాలలో వచ్చిన నూతన పోకడలను ప్రదర్శనల ద్వారా శాస్త్రవేత్తలు, సందర్శకులకు తెలియజేస్తారు. జిల్లాకు చెందిన రైతులను జాతీయ వ్యవసాయ ప్రదర్శనలో పాల్గొనమంటున్నారు. ఎన్‌జి రంగా వ్యవసాయ .

కొరవ 11వ పేజీలో

నెల్లిన్ మోసగాళ్ల కోసం గాలింపు

నెల్లూరు ప్రజల నెత్తిన ఎనిమిది కోట్ల రూపాయల మేర కుచ్చుటోపీ పెట్టిన నెల్లిన్ ఇండియా ఫైనాన్స్ కంపెనీ భాగస్తులను అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధమయ్యింది. ఆరేళ్ల క్రితం ఆర్టీసి బస్టాండ్ దగ్గర్లోని దయాకర్‌రెడ్డి బిల్డింగ్స్ మొదటి అంతస్తులో ఎంతో ఆర్భాటంగా ఆరంభమైన ఈ కంపెనీ వ్యాపార లావాదేవీలు బెంగుళూరు, చెన్నై నగరాలకు విస్తరింపజేశారు. ప్రజలు కట్టిన డిపాజిట్లు తిరిగి చెల్లించాల్సిన సమయం వచ్చే సరికి గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ తలుపులు మూసేశారు. మాజీ ఎస్పీ సి.వి.నరసయ్య హయాంలోనే జరిగిందింది. అయితే ఆయన కంపెనీ భాగస్వాములు సుధాకర్‌రావు, సుబ్బయ్య, సురేష్‌లను పిలిపించుకొని కొద్దిరోజులు మంతనాలు జరిపి, ఆ తర్వాత స్వేచ్ఛగా వదిలేశారు. దీంతో బాధితులు దిక్కులేని వారిగా తయారయ్యారు. కొత్త ఎస్పీ శ్రీనివాసరెడ్డి వలు బోగస్ కంపెనీల కేసులు వెలికి తీస్తుండడంతో బాధితులు తమ మొరను ఆయనకు విన్నించారు. దీనికితోడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఇటీవల ప్రారంభించిన జిల్లా ప్రధాన ఫిర్యాదుల విభాగంలో ఈ దగాపై నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ఫిర్యాదు చేశారు. దీంతో కొత్త ఎస్పీ నెల్లిన్ ఇండియా కంపెనీ భాగస్వాములను అరెస్ట్ చేయమని టౌన్ సిఐ రమణారావును ఆదేశించారు. అన్ని వైపులా

ఎస్పీ ఆదేశం

దారులు మూసుకొని పోయి వుండడంతో నెల్లిన్ దగాకోరులు పోలీసుల ముందు లొంగిపోక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి.

భూకంప బాధితులకు చిన్మయామిషన్ సేవలు

గుజరాత్ భూకంప బాధితులకు నెల్లూరు చిన్మయా మిషన్ తన వంతు సేవలందించింది. జనవరి 30తేది ఇక్కడ నుంచి వెళ్లిన 21మంది మిషన్ సభ్యులు తమ వెంట లారీ బియ్యం, 3వేల దుప్పట్లు, గోధుమపిండి, పప్పు ధాన్యాలు, కూరగాయలు, నూనె వంట సామాన్లు తీసుకెళ్లారు. అహమ్మదాబాద్‌కు 315 కిలోమీటర్ల దూరంలో వుండే జామ్‌నగర్ జిల్లా బోడియా ప్రాంతానికి వెళ్లిన సభ్యులు ప్రతిదినం 4వేల మందికి ఆహారం తయారు చేసి 10రోజుల పాటుపెట్టారు. రామ్, రహీమ్ నగర్, భాలీపురా గ్రామాల్లో దుప్పట్లు పంచారు. మంత్రులు కాశీరాం రాణా,చిమన్‌భాయ్ చాపలియా వంటి ప్రముఖులు తమ శిబిరానికి వచ్చి భోం చేసినట్లు నెల్లూరు చిన్మయా మిషన్ సభ్యులు చెబుతున్నారు. ఈ వారంలో మరో 60వేల రూపాయల విలువ చేసే వంట పాత్రలను గుజరాత్‌కు పంపుతున్నామని మిషన్ కార్యదర్శి పచ్చిపులుసు వెంకటేశ్వర్లు చెప్పారు.

అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, గూడూరు

E.P. No. 41/1993 G.O.S.No. 348/88

P. Venkata Sasidhar ... D.Hr.

Vs.

Marri Laxmi Narasa Reddy ... J.Dr.

పై దావాలో డిక్రీ బాకీ రాబట్టుకొనుటకుగాను ప్రతివాది తాలుకు క్రింది షెడ్యూలు ఆస్తిని 15.3.2001 తేది ఉదయం 10.30 గంటలు మొదలు సాయంకాలం 5.00 గంటల లోపు పై కోర్టువారి ఎదుట వేలం వేయబడును.

షెడ్యూలు

నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, రాపూరు సబ్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేన్, సైదాపురం మండలం, చాగణం గ్రామంలో J.Dr. తాలుకు స్థిరాస్తి వివరము

Item No. 1

P. No.	S.No.	Full Extent	Extent Owned	Classification	Ameen Value	DHr Value
105	275/5	0.67	0.29	Wet	5,800/-	
190	276/4	0.79	0.79	Wet	15,800/-	
190	276/7	0.28	0.28	Wet	5,600/-	7,720/-
190	275/3	0.57	0.57	Wet	11,400/-	

హద్దులు : తూర్పు : బద్దెపోలు రమణారెడ్డి భూమి, పడమర: కమలాపూడి రామరాఘవరెడ్డి భూమి, దక్షిణం: గోపవరం లోవమ్మ భూమి, ఉత్తరం: కమలాపూడి వెంకటసుబ్బారెడ్డి భూమి.

Item No. 2

P. No.	S.No.	Full Extent	Extent Owned	Classification	Ameen Value	DHr Value
117	65	1.66	0.58	Dry	46,400/-	
117	66	5.66	1.35	Dry	1,08,000/-	
117	62	1.56	0.58	Dry	46,400/-	84,850/-
117	63	1.42	1.42	Dry	1,13,600/-	
117	64	2.36	1.46	Dry	1,13,600/-	

ఇందులో వున్న 400 నిమ్మచెట్లు

హద్దులు : తూర్పు: గోపవరం లోవమ్మ భూమి, పడమర: గవర్నమెంటు భూమి, దక్షిణం: బద్దెపూడి వీరరాఘవ రెడ్డి భూమి, ఉత్తరం : గవర్నమెంటు భూమి.

Item No. 3

సదరు గ్రామంలో 24 అంకణముల ఇల్లు ఖాళీస్థలము. ఈ క్రింది హద్దులలో

తూర్పు : కిల్లాల సుందరరాజ ఇల్లు, దక్షిణం: రామిరెడ్డి సుబ్బారామయ్య ఇల్లు, పడమర: బద్దెపూడి సుంకిరెడ్డి ఇల్లు, ఉత్తరం: పంచాయితీ రోడ్డు.

Ameen Value : Rs.20,000/- D.Hr. Value : Rs. 5,000/-

N.S. NATARAJAN

Advocate for DHr., Gudur

గూడు కోల్పోతున్న గూడూరు రైతుబజారు!

గూడూరు రైతు బజారులో గతంలో అధికారులు ఏర్పాటు చేసిన వసారాలు ఒక్కటొక్కటిగా కూలిపోతున్నాయి. వేంకటేశ్వరం స్థలంలో అధికారులు హడావిడిగా రైతు బజారును ఏర్పాటు చేశారు. తర్వాత రెవిన్యూ అధికారులు కాని, మునిసిపాలిటీకాని దీన్ని గూర్చి పట్టించుకోలేదు. తాత్కాలికంగా తాటాకు షెడ్లలో రైతుబజారును ప్రారంభించడం మూలాన ప్రస్తుతం అవి కూలి పోతున్నాయి. దీంతో చాలా మంది రైతులు గోనె సంచుల నీడలో తను వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. రైతు బజారులో పారిశుధ్యం పాతాళానికంటుంది. ఒక్కరోజు కూడా ఈ బజారు పరిసర ప్రాంతాలను మునిసిపాలిటి శుభ్రపరచక పోవడం వల్ల దుర్గంధం వెదజల్లు తుంది ఈ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోని హోటళ్ల వారు తమ మురికి నీటిని రైతు బజారులోకి మళ్లించడం వల్ల పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. జిల్లాలో జనంతో కిటకిట లాడుతూ నడిచేది గూడూరు రైతు బజారే. దీనినిట్లా నిర్లక్ష్యం చేస్తే ఎట్లా!

జిల్లావార్తలు

అధికారభాష అమలౌతుంది

అధికారభాషగా తెలుగు వాడకం అన్ని శాఖల్లో దాదాపు 70శాతం వరకు వుందనిఅధికార భాష సంఘ సభ్యురాలు శ్రీమతి బాలకృష్ణమ్మ చెప్పారు. 19తేది ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో విలేఖరులతో మాట్లాడుతూ గతంలో తెలుగు భాష తీరుతెన్నులు సరిగ్గా లేకపోవడం వల్ల, తెలుగు అమలుపై అవగాహన లేకపోయిందని, ప్రస్తుతం ప్రభుత్వం నలుగురు సభ్యులతో అధికార భాష సంఘం కమిటీని వేసి అన్ని శాఖల్లో తెలుగు అమలుకు గట్టి కృషి చేస్తున్నదన్నారు. తెలుగు పండుగలను త్వరలో నెల్లూరు, అనంతపూర్, కాకినాడలలో జరుపనున్నట్లు చెప్పారు. ఈ పండుగల్లో తెలుగు అమలు పట్ల ప్రజలలో

కొరవ 7వ పేజీలో

కానిస్టేబిల్ నిజాయితీకి ఎస్.ఐ. శిక్ష

గూడూరు రూరల్ ఎస్‌ఐ - తమ స్టేషన్‌లో నిజాయితీగా పనిచేస్తున్న ఒక కానిస్టేబిల్‌ను నానా రకాలుగా ఏడ్పిస్తున్నాడట. రూరల్ స్టేషన్‌కు కొత్తగా వచ్చిన కానిస్టేబిల్ లక్ష్మీపతి నిజాయితీగా పనిచేయాలన్న తపన కలవాడు. ఇది గమనించిన ఎస్‌ఐ ఇతడ్ని పనిష్‌మెంట్ డ్యూటీలతో ఏపుగ తింటున్నాడు. చిల్లకూరు బైపాస్‌రోడ్ జంక్షన్‌లో డ్యూటీ వేస్తే లక్ష్మీపతి బ్రాంది పాపును 10.30కు మూయించాడని ఎస్‌ఐ కన్నెర్ర చేశాడు. పోలీస్ స్టేషన్‌కు 20వేల రూపాయల ఆదాయ వనరైన పాపు మూయించడంతో మండిపడ్డాడు. దీనితో ప్రతిరోజు ట్రాఫిక్ డ్యూటీలు వేసి హింసిస్తున్నాడట. ఈ డ్యూటీ కూడా పగలు, రాత్రి తిరిక లేకుండా వేస్తున్నాడట. నిజాయితీగా పనిచేసే కానిస్టేబిల్‌ను ఇబ్బంది పెడుతున్న ఎస్‌ఐపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సి వుంది.

"దోనిపర్తి వెంకయ్యను సన్మానించాల్సిన పనిలేదు"

మానవుడు చేసే దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పదని ప్రముఖ సినీగాయకుడు పద్మశ్రీ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఆయన బుచ్చిమండలం రామచంద్రాపురంలో గల గుత్తికొండ శ్రీరాములు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజంగా మనిషికి కన్నతల్లి మీద, పుట్టిన గ్రామం మీద మమకారం ఉంటుందని, దీనిలో రెండవ కోవకు చెందిన వ్యక్తి దోనిపర్తి వెంకయ్య అన్నారు. ఆయన స్వగ్రామం వదలి ఎన్నో ఏళ్లు గడచినా పుట్టిన వూరులో కోటి రూపాయల దాకా ఖర్చుపెట్టి విద్యాదానం చేయడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి వారిని ఎవరూ సన్మానించ వలసిన అవసరం లేదని, వారికి నిజమైన సన్మానం వారి కాలేజీలో చదివే విద్యార్థినీ, విద్యార్థులు మంచి స్థాయికి ఎదగడమేనన్నారు. ఎమ్మా రాజేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ కాలేజి అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఇనాక్ మాట్లాడుతూ పైవేటుగా అన్ని

బుచ్చిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం

హంగులతో ఈ విధంగా కాలేజీని నడపడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. కళాశాల యాజమాన్యం కోరితే పి.జి. కోర్సులు మంజూరు చేస్తానని హామీ యిచ్చారు. అంతకు ముందు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 20లక్షలతో నిర్మించిన కాలేజి అనుబంధ హాస్టల్‌ను

కొరవ 7వ పేజీలో

దాహమో రామచంద్రా అని అరుస్తుంటే జిల్లా అధికార్లకెవరికీ పట్టదేమి?

కావలిలో నీటి ఎద్దడి నెలకొని, ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడ్తున్నారని; అధికారులకు ఎంతగా విన్నవించినా వారు స్పందించడం లేదని మున్సిపల్ ఛేర్మన్ గ్రంధి యానాదిశెట్టి వాపోయారు. 19తేది ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 13 వార్డుల్లోని ప్రజలు మంచినీటికి అల్లాడుతున్నారు. ఫిబ్రవరి నెలాఖరుకు పట్టణమంతా ఇదే పరిస్థితి ఎర్పడే ప్రమాదం వుంది; జిల్లా కలెక్టర్‌గాని, సోమశిల, పబ్లిక్‌వర్క్స్ ఇంజనీర్లు, కానీ ఎమాత్రం పట్టనట్లున్నారు. సోమశిల నీరు కావలి కాలువ ద్వారా కావలి చెరువుకు పదలలేదు. దీని వల్ల వాటర్‌వర్క్స్ ద్వారా రోజుకు 14 గంటలపాటు జరిగే మంచినీటి సరఫరా కేవలం నాలుగు గంటలకు పరిమితమై పోయింది. ఈ విషయమై కలెక్టర్‌కు, సోమశిల అధికారులకు ఉత్తరాలు వ్రాసినా, తర్వాత స్వయంగా వెళ్లి అధికారులను కలిసినా పట్టించుకోవడంలేదు. కావలి కాలువలో గట్టుపల్లి నుండి కావలి చెరువు వరకు సుమారు 4.5కిలోమీటర్ల దూరంలో పూడిక తీసేందుకు 6.5లక్షలు ఖర్చు అవుతుందని సోమశిల అధికార్లు చెప్పారు. ఈ మొత్తాన్ని నీరు - మీరు పథకం నిధుల నుండి ఖర్చు చేయమని కలెక్టరు ఆదేశాలు యిచ్చారు; కాని సోమశిల అధికారులు, ఈ ఖర్చులో 20శాతం మున్సిపాలిటీ భరించాలని పరతు పెడుతున్నారు; ఇంత డబ్బు

కావలి మునిసిపల్ ఛేర్మన్ ఆవేదన

ఖర్చుపెట్టే స్థితిలో కావలి మున్సిపాలిటీ లేదు; వెంటనే కలెక్టర్ స్పందించి కావలి కాలువలో పూడిక తీయించాలని కోరారు. మున్సిపాలిటీకి చెందిన ఒక బావిలో నీరు వున్నా, పంపింగ్ చేయడానికి, ట్యాంకర్లలో తరలించడానికి అవసరమైన నిధులు లేవన్నారు. నీటి పథకాలకు ఏవైనా రిపేర్లు వస్తే చేయించడానికి మున్సిపాలిటీ దగ్గర ఒక్క పైసా కూడా నిధులు లేవన్నారు. నీటి ఎద్దడి వున్న ప్రాంతాలకుకేవలం మాగుంట సుబ్బరామిరెడ్డి ట్రస్ట్ ఏర్పాటు చేసిన నీటి ట్యాంకర్ ద్వారానే మంచినీరు సరఫరా అవుతుందన్నారు.

ఇటీవల కావలిలో పర్యటించిన హోం మంత్రి దేవేంద్ర గౌడ్ ప్రతి మంచినీటి కనెక్షన్‌కు 125 రూపాయలు వసూలు చెసుకొమని సలహా ఇచ్చారు. కానీ ప్రస్తుతం 45 రూపాయలు కట్టడానికి కూడా ప్రజలు విముఖత వ్యక్తం చేస్తున్నట్లు చెప్పాడు ఛేర్మన్! తాను అధికారంలోకి వచ్చిన ఏడాదిలో మున్సిపాలిటీకి ఒక్క పైసా కూడా నిధులు ప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు. అధికార పక్షం తమను అప్రతిష్టపాలు చేయడానికి ఈ విధంగా చేస్తున్నదని ఆరోపించారు.

పసలేని బడ్జెట్

రాష్ట్ర ప్రభుత్వం 2001- 2002 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పసలేదని కాంగ్రెస్ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి

కొరవ 8వ పేజీలో

ఒలంపిక్ ఫిట్‌నెస్ & హెల్త్‌క్లినిక్



1991లో భారత రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌గారు, ఫిన్‌లాండ్‌లో ఒక ప్రపంచ అంబాసిడర్‌గా డాక్టర్ యం. శ్రీధర్‌రావును అభినందిస్తున్న దృశ్యం

- ప్రజలందరూ నిత్య యవ్వనులుగా మరియు శారీరక పటుత్వంతో వుండాలని, చిన్నవయస్సులోనే నడుమునొప్పి, మోకాళ్ల నొప్పులు మరియు మెడనొప్పులతో బాధపడకుండా వుండాలని, చిన్నపిల్లలు లేజీగా లేకుండా, హుషారుగా, చురుకుగా వుండాలనే ఉద్దేశ్యంతో ఈ Fitness Clinic ప్రారంభిస్తున్నాము.
- మధ్య వయస్సులో గుండె, ఊపిరితిత్తులు బలంగా వుండాలన్నా, అలసట లేకుండా తన దినచర్యలలో పాల్గొనాలన్నా ఈ Fitness Clinicలో చేరి మా సలహాలు పొందవచ్చును.
- వారంలోపల మీకు Engagement (నిశ్చితార్థము) లేక పెళ్లి వున్న యెడల మా Fitness Clinicలో చేరితే ఆహారము, వ్యాయామం, అందము గురించి మీకు తగిన తర్ఫీదు మరియు సలహాలు ఇచ్చి మిమ్ములను తీవిగా, స్టైల్‌గా వుండేటట్లు చూస్తాము.
- మీ పిల్లలు అమిత హుషారుగా వుండి, ఆటల్లో Sports Injuries బారిన పడకుండా మరియు తగిన Foot-Work గురించి సలహాలిచ్చి మంచి శ్రీకారులుగా Training ఇవ్వబడును.
- 5 గురు Lady Experts ద్వారా, ఫిన్‌లాండ్, సింగపూర్ మరియు ఇతర దేశాలలో జరిగిన ప్రపంచ క్రీడలలో పాల్గొన్న డాక్టర్ యం. శ్రీధర్‌రావు పర్యవేక్షణలో ఎరుగును.



ప్రారంభం : 25.2.2001 ఆదివారం సా. 4.14 ని.లకు

మా ఉద్దేశ్యము మీ Health Ageని తగ్గించి మిమ్ములను Ever Youngగా వుంచటమే.

డా యం. శ్రీధర్‌రావు, MBBS., FAGE.,
అనంత థియేటర్ ప్రక్కన, జిల్లాపరిషత్ గెస్ట్‌హౌస్ ఎదురుగా,
నెల్లూరు, ఫోన్: 327447, సెల్ : 98490 48564

ది నెల్లూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి.

16/1425, గాంధీనగర్ (సండేమార్కెట్ ప్రక్కన), నెల్లూరు, ఫోన్:326536

బహిరంగ బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద తెల్పినవారు యీ బ్యాంకునందు బంగారు ఆభరణములపై ఋణము తీసికొన సకాలములో చెల్లించనందున వారి వస్తువులను 8.3.2001 తేదిన గురువారం ఉదయం 10.30 గంటలకు ఈ బ్యాంకు ఆవరణములో బహిరంగముగా వేలము వేయబడును.

వసం.	అప్పు నం.	తేది	పేరు / చిరునామా	తూనిక మొత్తం
1.	2938	19.12.98	లక్కాకుల రాజశేఖర ప్రసాద్ టిక్కేమిట్ట	70.900
2.	2939	19.12.98	నాగరాజుపల్లి వెంకటేశ్వర్లు 17/192, యడ్లవాణీధి	68.300
3.	2940	19.12.98	కంబాల సుధాకర్ 23/1316, టిక్కేమిట్ట	70.500
4.	3410	15.9.99	గురజాల జయలక్ష్మి 10/33, మెట్లరేవు, సంతపేట	60.100
5.	3325	24.7.99	యం. చంద్రశేఖరరెడ్డి 31/433, ఏసి. నగర్	23.550
6.	3415	16.9.99	కాలంశెట్టి కృష్ణవందనాదేవి 8/406, రంగనాయకులపేట	40.400
7.	3426	28.9.99	పి. చంద్రా 10/816, సంతపేట	8.200
8.	3455	14.10.99	ఈదూరు భాస్కర్ 9/116, కపాడిపాళెం	14.950
9.	3519	16.11.99	పదమందల ముక్తు 16/134, ట్రంకురోడ్డు	19.850
10.	3539	27.11.99	చిరుమెళ్ల వెంకటకృష్ణయ్య 23/273, మూలాపేట	42.900
11.	3552	1.12.99	దాసరి నారాయణరావు 2/71, నవాబుపేట	85.000
12.	3553	1.12.99	దాసరి సుబ్రహ్మణ్యం 2/71, నవాబుపేట	40.150
13.	3615	29.12.99	దాసరి పెంచలయ్య 20/247, మూలాపేట	10.300

గమనిక: ధరావత్తు చెల్లింపు వగైరా వివరములకు బ్యాంకు కార్యదర్శిగారిని సంప్రదించవలెను. వేలము తేది మార్పుకు, నిలుపుదలకు బ్యాంకువారికి అధికారము కలదు.

యస్.వి. శేషయ్య, B.Com., కార్యదర్శి — జె.సి.యస్. అమరనాథ్, B.Com.,B.L., అధ్యక్షులు

Sai Charan Ads, Ph: 324380

వెల్కూరు వుబ్బళ్లు

విశేషాలు

జనార్దనరెడ్డి రాక

మాజీ ముఖ్యమంత్రి, నరసారావు పేట ఎమ్పీ నేదురుమల్లి జనార్దనరెడ్డి 21తేది నెల్లూరు వచ్చారు. తన అత్త మేడా నరసమ్మ అంత్యక్రియలు, తర్వాత జరిగే కార్యక్రమాల్లో పాల్గొనేందుకుగాను 22, 23తేదీల్లో నెల్లూరులోనే వున్నారు..

నెల్లూరులో గ్యాంగ్ రేప్?

సుబేదారుపేటలోని క్రిస్టియన్ శ్మశానం వద్ద వారం రోజుల క్రితం ఓ వివాహితను కొందరు డ్రైవర్లు గ్యాంగ్ రేప్ చేసినట్లు తెలిసింది. ఈ శ్మశానం వద్ద టెంపో, మెటాడోర్ వ్యాన్లు స్టాండుంది. ఈ స్టాండులో డ్రైవర్‌గా పనిచేసే తన భర్త ఐదారు రోజులుగా ఇంటికి రాకపోవడంతో, రాత్రి 10 గంటల ప్రాంతంలో విచారించను వచ్చిన వివాహితను, మద్యం మత్తులో వున్న డ్రైవర్లు గ్యాంగ్ రేప్ చేసినట్లు తెలిసింది. ఈ నీచపు పనికి ఒక వ్యాన్‌ను డ్రైవర్లు ఉపయోగించినట్లు తెలిసింది. ఈ వ్యవహారం బయటపడకుండా వుండేందుకు గ్యాంగ్ రేప్ చేసిన డ్రైవర్లు, తమ సహచర డ్రైవర్‌ను బెదరించడంతో, ఈ వ్యవహారం పోలీసు ఫిర్యాదు వరకు రాలేదు. ప్రధాన కూడలిలో ఇంత ఘాతుకానికి పాల్పడిన వ్యక్తులను వదిలేస్తే ఎంతకైనా తెగిస్తారు. ఎస్పీగారు ఈ విషయమై విచారించండి.

జనార్దనరెడ్డి ట్రస్ట్ అవార్డుల కార్యక్రమం

నరసారావుపేట ఎమ్పీ నేదురుమల్లి జనార్దనరెడ్డి ట్రస్ట్ పక్షాన ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు ఇచ్చే ప్రోత్సాహక ఆర్థిక సహాయ అవార్డుల కార్యక్రమం 27తేది సాయంత్రం ఇందిరాభవన్‌లో జరగబోతూంది. ఎస్వీఆర్ హెల్త్ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ జి. శ్యామ్‌సుందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రింది స్థాయి తరగతుల నుంచి డిగ్రీ స్థాయి విద్యార్థుల వరకు ఈ ప్రోత్సాహకాలను అందిస్తారని ట్రస్టీ పి.వి. రమణారెడ్డి తెలిపారు.

పట్టుబడ్డ దొంగలు

నెల్లూరు టౌన్‌లో ఆరు బయట నిద్రిస్తున్న మహిళల మెడల్లోని మంగళ సూత్రాలు, చైన్లు తెంపుకెళ్లే ఇద్దరు దొంగలు 21తేది పోలీసుల చేతికి చిక్కారు. కర్ణాటక రాష్ట్రంలోని కోలార్‌కు చెందిన శ్రీనివాస్, భాస్కర్ రాత్రిపూట దొంగతనాల్లో ఆరితేరిన వారు. సంత పేటలో ఇదే పని మీద వుండగా వన్‌టౌన్ పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. శ్రీనివాస్ వద్ద 32, భాస్కర్ వద్ద 16 సవర్ల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. దీని విలువ లక్షా 29వేల రూపాయలని పోలీసులు చెప్పారు.

డిఇఓ అక్రమాలు బట్టబయలు

కౌన్సిలింగ్, రేషనలైజేషన్ ప్రక్రియలు ముగిశాక జిల్లా విద్యాశాఖాధికారి జయచంద్రకుమార్ దాచిపెట్టుకొని అమ్ముకొన్న ఉపాధ్యాయ పోస్టుల వ్యవహారం విచారణలో బట్టబయలయ్యింది. రేషన్‌లైజేషన్ తర్వాత 80పోస్టులు, డిశంబర్‌లో ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓను అడ్డం పెట్టుకొని మరో 20 పోస్టులకు డిప్యూటేషన్లు వేసారు. ఈ వ్యవహారమై ఉపాధ్యాయ సంఘాలు, జెఏసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. డిఇఓ కూడా ఈ వ్యవహారంలో ఏ మాత్రం వెరవక కుల సంఘాలకు పెట్టుబడి పెట్టి ఆందోళనను ఎదుర్కొన్నారు. ఈ విషయమై డిఇఓపై దర్యాప్తుకు ముందు నుంచి మొగమేపాలు లెక్కిస్తున్న కలెక్టర్, తొలుత సాంఘిక సంక్షేమ శాఖ ఇడి రమణమూర్తిని విచారణాధికారిగా నియమించారు. కాని డిఇఓ ఆయనకు సహకరించక పోవడంతో జాయింట్ కలెక్టర్ పంషేర్ సింగ్ రావత్‌కు ఈ బాధ్యతలు అప్పజెప్పారు. ఈయన జరిపిన విచారణలో డిఇఓ చేసిన అక్రమాలన్నీ బట్టబయలయ్యాయి. దర్యాప్తు నివేదికను జెసి సీల్డు కవరులో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు అందజేశారు. ఇక డిఇఓపై ప్రభుత్వ చర్యలే తరువాయి.

ఇది ఇలా వుండగా ఈ వ్యవహారం పైనే దర్యాప్తు చేసేందుకు విద్యాశాఖ జాయింట్ డైరక్టర్ శ్రీమన్నారాయణ 23తేది నెల్లూరు వచ్చారు. ఆయనేమి తేల్చిపోతారో వచ్చేవారం ముచ్చటించుకుందాం.

గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యాశాఖను డిఇఓ జయచంద్రకుమార్ గబ్బుపట్టించేశారు. ఈయన ఎక్కడ పని చేసినా ఇదే తంతట. ఇటువంటివారిని ఎవరు మార్చగలరు?

జనార్దనరెడ్డి జన్మదినం


మాజీ ముఖ్యమంత్రి, నరసారావు పేట ఎమ్పీ నేదురుమల్లి జనార్దనరెడ్డి 68వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 20వ తేది కాంగ్రెస్ కార్యకర్తలు, దర్గామిట్టలోని విశ్వభారతి అంధుల పాఠశాలలోని విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు, పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి, 26వార్డు కౌన్సిలర్ బాలసుధాకర్, రూబెన్, మల్లిఖార్జునరావు, శ్రీధర్‌రెడ్డి, నవీన్, విజయప్రసాద్, జలాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీలో స్తంభించిన పాలన

నెల్లూరు మునిసిపాలిటీలో పాలన గత పక్షం రోజులుగా స్తంభించి పోయింది. అటు ఛేర్మన్, ఇటు మునిసిపల్ కమిషనర్ గాని విధులకు హాజరు కావడం లేదు. ఛేర్మన్ అనూరాధ రాజీనామా మార్కు అస్త్రాలు తీసుకొని రాజధానివెళ్లి అక్కడ చుక్కెదురు కావడంతో, పిర్రివెళ్లి సేద దీరుతున్నారు. కమిషనర్ వేమారెడ్డి మునిసిపాలిటీలో రాజకీయాలు భరించలేక స్వచ్ఛందంగా సెలవుపై వెళ్లారు. దీంతో మునిసిపాలిటీలో ఎక్కడి కార్యకలాపాలు అక్కడే స్తంభించి పోయాయి. టౌన్‌లో పలుచోట్ల వాటర్ వర్క్స్ పంపింగ్ స్టేషన్లలో సమస్య లెదురయ్యి కొళాయిల్లో నీరు రావడం లేదు. శానిటరీ శాఖలో వుద్యోగులు రెస్ట్ తీసుకోవడంతో టౌన్‌లో అతిసార వ్యాధి ప్రబలి వందలాది మందితో ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. రోజువారీ వివిధ ప్రాంతాల్లో ఏర్పడే సమస్యలు పరిష్కరించే వ్యక్తి మునిసిపాలిటీలో లేకపోవడంతో ప్రజలు పలు పాట్లు పడుతున్నారు. పాలకులు, అధికారులు మునిసిపాలిటీని నామ్‌కే వాస్తేగా మారిస్తే ఎలా?

ఆర్టీఓ వివరణ

గతవారం జమీన్‌రైతులో తనపై వచ్చిన వార్తకు ఆర్టీఓ కృష్ణసాయి వివరణ పంపారు. తాను లంచాల కోసం ఆత్రపడడం లేదని, ప్రజల ఫిర్యాదుల మేరకి కార్యాలయంలో రెండు సీట్లలో



గోమతి స్కూల్ క్రీడోత్సవంలో జ్యోతిక బహుకరిస్తున్న కరస్పాండెంట్ అరుణ. మధ్యలో ఎస్పీ శ్రీనివాస రెడ్డి వున్నారు.

ఉద్యోగులను మార్చినట్లు చెప్పారు. బ్రీత్ ఇన్స్‌పెక్టర్లు చూశాకే వాహనాలను రిజిస్టేషన్ చేస్తున్నాను. టౌన్‌బస్సుల వ్యవహారాన్ని ట్రాఫిక్ పోలీసులు, వాహన తనిఖీదారుర్లు మాత్రమే చేస్తారు. ఆ అధికారం నాకు లేదు.ఫీమునివారిపాళెం చెక్‌పోస్టుకు ఇప్పటి వరకు వెళ్లలేదు. కొత్త ఇల్లు కొనలేదు. ఆఫీసుకొచ్చే ప్రజలు తమ పనికి ఇబ్బంది జరిగితే తనను సంప్రదించమంటున్నారు ఆర్టీఓ.

ఎఎస్‌పికి అవార్డు

నెల్లూరు అడిషనల్ ఎస్పీ రవి కుమార్‌మూర్తికి రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ ఇంక్రిమెంట్ అవార్డు ఇచ్చింది. నెల్లూరు జిల్లాలో ఇటీవల నాయుడుపేట, తడ, మర్రిపాడు ప్రాంతాల్లో దోపిడీలు, దొంగతనాల కేసుల్లో నిందితుల పట్టివేతకు ఆయన నేతృత్వంలోని ప్రత్యేక పోలీసు బృందం చేసిన కృషికి గుర్తింపుగా అడ్వాన్స్ ఇంక్రిమెంట్ అవార్డును ప్రభుత్వం ప్రకటించింది. పోలీసు అధికారుల పనితీరును సమీక్షించే ప్రత్యేక కమిటీ ఈ సిఫార్సు చేసింది.

టపాసులు పేలి కూలిన పోలీస్ స్టేషన్

స్టేషన్‌లో నిల్వ వుంచిన టపాసులు పేలి వెంకటాచలం పోలీస్ స్టేషన్ 20తేది అర్ధరాత్రి కుప్పకూలిపోయింది. గత ఏడాది పూడిపర్తిలో అనుమతి లేకుండా పేలుడు సామగ్రి తయారు చేసి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద వుండిన టపాసులను స్టేషన్‌లోని ఒక గదిలో భద్రపర్చారు. ఏదో పొరపాటు జరగడం వల్ల టపాసులు పేలిపోయి, నాసిరకంగా కట్టిన స్టేషన్ కుప్పకూలి అందులో వుండిన ఎస్ఐ దేవకుమార్, కానిస్టేబిల్ శ్రీధర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

ఉత్తమ కరాటే మాస్టర్‌గా నెల్లూరీయుడు

చెన్నైలోని వైఎంసిఏ స్టేడియంలో వరల్డ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 15తేది నుంచి 18తేది వరకు ఆల్ ఇండియా కరాటే మాస్టర్స్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో రాష్ట్ర జట్టును ప్రాతినిధ్యం వహించిన నెల్లూరు కరాటే మాస్టర్ ఎస్.ఇలాన్ జ్యోతి జాతీయస్థాయిలో ఉత్తమ మాస్టర్‌గా ఎంపికయ్యారు. ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి 420 మంది కరాటే శిక్షకులు వచ్చారట. జాతీయ స్థాయిలో నెల్లూరు కరాటే దెబ్బను రుచి చూపించిన ఇలాస్ జ్యోతికి మా అభినందనలు.

వర్ధమాన సమాజం సాహిత్య సభలు

వర్ధమాన సమాజం.యాజమాన్యాన 18తేది రామకృష్ణ పరమహంస, 19తేది వేదం వేంకటరామాస్త్రి జయంతి, 21తేది శ్రీకృష్ణ దేవరాయ జయంతి సభలు టౌన్‌హాల్‌లో ఘనంగా జరిగాయి.

రాజ్యలక్ష్మమ్మకు మాతృవియోగం

వెంకటగిరి ఎమ్మెల్యే రాజ్య లక్ష్మమ్మ తల్లి, మాజీ ముఖ్యమంత్రి, పార్లమెంటు సభ్యుడు నేదురుమల్లి జనార్దనరెడ్డి అత్త సరసమ్మ 21తేది నెల్లూరులో మరణించారు.

స్వగ్రామం యల్లాయపాళెంలో అంత్యక్రియలు జరిగాయి. అల్లుడు, కూతురు రాజకీయ ఉన్నతిని తనివితీరా చూసిన అదృష్టవంతురాలు. నేదురుమల్లి దంపతులకు మా ప్రగాఢ సానుభూతి.

రెడ్డి అండ్ రెడ్డి వరదారెడ్డి మరణం

35ఏళ్ల క్రితం నెల్లూరు వారికి వంట గ్యాస్‌ను పరిచయం చేసి, ఎలక్ట్రికల్ గూడ్సు వ్యాపారంలో కోమట్లను మించిన రెడ్డి అండ్ రెడ్డి, నాగులపాటి వరదారెడ్డి హైదరాబాద్‌లో 17తేది మరణించారు. తన మాటలతో, మంచితనంతో జిల్లాలో అందరినీ ఆకట్టుకున్న వరదారెడ్డి కొంత కాలంగా హైదరాబాద్‌లో తన వ్యాపారాన్ని చేసుకొంటున్నారు. వరదారెడ్డికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. వీరి కుటుంబానికి మా సానుభూతి.

* * *

సాగర్ బ్రాండ్ బిస్కట్స్

హోల్‌సేల్‌గా లభించును.

విజయ వక్కపొడి

ట్రంకురోడ్డు, నెల్లూరు

ఫోన్ : 323372

అన్ని రకాల మందులు లభించును

వివేకా మెడికల్స్

పాగతోట, నెల్లూరు

ఫోన్ : 327691

రొయ్యల పాలం లీజుకు

మనుబోలు మండలం, పల్లవ గ్రానైట్స్ చేరువలో రొయ్యల గుంటలకు అనుకూలమైన 16 ఎకరముల పాలం లీజుకు ఇవ్వబడును.. వివరములకు సంప్రదించండి.

ఫోన్ : 329661

అశ్రుతర్పణం



జననం : 11.9.1966

మరణం : 29.2.1988

చిన్నవయస్సులోనే మాకు దూరమైన మా చిన్ని

పెనుబల్లి గిరిధర్

స్వర్గస్థుడై 28.2.2001 తేదికి పదమూడేళ్లు నిండుతాయి. మా చిన్ని పవిత్రాత్మకు ధైవసన్నిధిలో చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ అశ్రుతర్పణం సమర్పిస్తున్నాము.

నిన్ను మరువలేని

పెనుబల్లి శ్రీనివాసులు, వసుంధర

రెవిన్యూ కాలనీ, నెల్లూరు

తల్లిదండ్రులు

జితేంద్ర, మాలిని

చక్రధర్, విజలయలక్ష్మి

అన్నలు వదినలు

సుమతి, మల్లికార్జున - అక్క, బావ

జిల్లావార్తలు

5వ పేజీ తొరవ

ఉత్తేజాన్ని పెంపొందించేందుకు వివిధ అంశాలలో పోటీలు కూడా నిర్వహించి బహుమతి ప్రదానం చేస్తామన్నారు. జిల్లాలో తెలుగు అధికార భాష అమలుకు జిల్లా కలెక్టర్ కృషి చేస్తున్నారని, అన్ని శాఖల ఉత్తర ప్రత్యుత్తరాలు, నెలవారి నివేదికలు తెలుగులోనే జరుగుతున్నాయని ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. నూరు శాతం తెలుగు భాష అమలుకు అన్ని శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని కృష్ణవేణమ్మ సూచించారు.

తూతు మంత్రపు ఎంపిక

వెంకటగిరి ప్రాంతంలో అంత్యోదయ పథకం ద్వారా లబ్ధిపొందాల్సిన పేదలు 600 మందికిపైగా ఉన్నారని సర్వేలో తేలినా, 30 మందిని మాత్రమే అధికారులు రికార్డుల్లోకి ఎక్కించారు. ఈ పథకానికి ఎంపిక చేసిన వ్యక్తులకు కేజి 3.50 పైసల చొప్పున నెలకు 24 కేజీల బియ్యం అందిస్తారు. కాని ఎక్కువ మందిని గుర్తిస్తే బియ్యం అందివ్వాల్సి వస్తుందని రెవిన్యూ అధికారులు ఈ తూతూ మంత్రపు ఎంపిక చేశారు. గతంలో అన్నపూర్ణ పథకం లబ్ధిదారులుగా కొంత మంది వృద్ధులను ఎంపిక చేసినా వారికి నెలనెలా బియ్యం అందించడం లేదు. పథకాలు ప్రకటించడంలో చూపే ఉత్సాహం వాటి అమలులో చూపకపోవడం రాజకీయ నేతలకు మామూలు; వారికిటువంటి అధికారులు తోడైతే - పరిస్థితి చెప్పాలా?

సినిమా ఫక్కీలో చోరీ

ఈ నెల 17తేది వెంకటగిరి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ వద్ద సినిమా ఫక్కీలో చోరీ జరిగింది. ఎన్టీఆర్ కాలనీలో కాపురముంటున్న రైల్వే రిటైర్డ్ ఎస్ఐ గడ్డా వేణుగోపాల్ 40వేలు డ్రా చేసుకొని బ్యాంక్ బయటకు వచ్చాడు. డబ్బును స్కూటర్ బాక్స్‌లో పెట్టి, స్కూటర్‌ను స్టార్ట్ చెయ్యబోగా అది మొరాయించింది. బండిని నెట్టుకొని పోతుంటే ఒక యువకుడు మూడు పది రూపాయల నోట్లు క్రింద వేశాడు. డబ్బులు పడిపోయాయని వేణుగోపాల్‌తో చెప్పడంతో ఆయన స్కూటర్ స్టాండ్ వేసి వాటిని తీసుకొనేలోగా, స్కూటర్‌లోని డబ్బు తీసుకొని పుడాయించాడట. వేణుగోపాల్ అప్పటికప్పుడే ఫిర్యాదు చేసినా, పోలీసులు దొనంతా గాలించినా దొంగ దొరకలేదు.

గుజరాత్‌లో పార్వతమ్మ సేవలు

గుజరాత్‌లోని భూకంప బాధితులకు ఒంగోలు మాజీ ఎమ్పీ మాగుంట పార్వతమ్మ నేతృత్వంలో 10 రోజుల పాటు సహాయ సేవా కార్యక్రమాలు అందించారు. పార్వతమ్మ నేతృత్వంలో 'కచ్' వెళ్లిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు - వేలాదిమంది బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. నెల్లూరు నుంచి వెళ్లిన డాక్టర్ బృందం పుచిత వైద్యశిబిరాలు నిర్వహించి మందులు పంచి పెట్టింది. పార్వతమ్మ స్వయంగా వంట చేసి బాధితులకు పది రోజుల పాటు పడ్డించి, హిందీలో వారితో మాట్లాడి సముదాయించి తిరిగి వచ్చారు.

గుజరాత్ బాధితులకు సాయం

గుజరాత్ భూకంప బాధితులకు పెద్ద పుత్తేడు పున్నత పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు 3,200 రూపాయల విరాళం సేకరించి పంపారు. ఈ మొత్తాన్ని స్కూల్ పిల్లలు ఉప్పలపాడు, యలమంచిపాడు, రామలింగాపురం, పెద్దపుత్తేడులలో వసూలు చేసి ప్రధాన మంత్రి సహాయనిధికి పంపారు.

అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య!

ఆత్మకూరులో కొయ్యపని చేసుకొని జీవించే వీరరాఘవాచారి 12తేది ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. చారికి ముగ్గురు ఆడపిల్లలున్నారు. ఎక్కువ వడ్డీకి అప్పు తీసుకొని, దాన్ని కట్టలేక మరో మార్గం కానరాక ఈ పని చేశాడు పాపం!

పెళ్లేటి రామిరెడ్డి క్లబ్ విరాళం

గుజరాత్ భూకంప బాధితులకు గూడూరులోని పెళ్లేటిరామిరెడ్డి క్లబ్ 50 వేల విరాళాన్ని ఆర్డీఓ కె.సుబ్రహ్మణ్యం రెడ్డికి 12తేది అందించింది. ఈ కార్యక్రమాలకు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లసిరి గోపాలరెడ్డి, కె.రామ్మోహనరావు పాల్గొన్నారు.

జొన్నవాడ సూపరింటెండెంట్‌సస్పెన్షన్!

జొన్నవాడ దేవస్థానంలో పని చేస్తున్న సూపరింటెండెంట్ ప్రసాద్‌ను ఆలయ ఇ.ఓ. సస్పెండ్ చేశారు. సూపరింటెండెంట్ చేస్తున్న అక్రమాలు, దుశ్చర్యలు 'జమిన్‌రైతు' వెలుగులోకి తెచ్చిన సంగతి విదితమే. దీనికి స్పందించిన ఆలయ ఇ.ఓ. దర్యాప్తు జరిపి అవి నిజం కావడంతో సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. కామాక్షితాయి సన్నిధిలో ఎవరు ఎటువంటి పాప కార్యం చేసినా శిక్ష అనుభవించవలసిందే.

సాయినాథునికి వెండి మకర తోరణం


బుచ్చిరెడ్డిపాళెం గాంధీనగర్‌లో వెలసివున్న సాయినాథునికి శనివారం రోజు వెండి మకర తోరణ అలంకారం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం హోమం, పుణ్యవచన కుంభాభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మధ్యాహ్నం మందిర కమిటీ సభ్యులు మెట్టదొడ్ల రామచంద్రయ్య, రజనీ, దేవరపల్లి రమాధరరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం పులగం దయాకరరెడ్డి సమర్పించిన ఉత్సవ విగ్రహంతో గ్రామోత్సవం జరిగింది. అల్లూరు హైస్కూల్ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి 70వేల ఖర్చుతో సాయినాథునికి వెండి మకర తోరణాన్ని బహూకరించడంతో సాయినాథుడు ధగ ధగ మెరుపులతో భక్తులకు దర్శనమిచ్చాడు. విష్ణు చేసిన పని చిన్నదైనా అయినా ఆయన అందించిన తన చిరుకానుక చిరస్థాయిగా నిలిచిపోతుంది.

దోనిపర్తి

5వ పేజీ తొరవ

ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ఎన్ఎస్ఎస్ విభాగం వారు గుజరాత్ బాధితుల కోసం సేకరించిన 20వేల రూపాయల విరాళాన్ని వైస్ ఛాన్సలర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యులు సామంతు సుబ్బారెడ్డి, మేనకూరు శ్రీనివాసులురెడ్డి, కరస్పాండెంట్ బెజవాడ ఓబులరెడ్డి, ప్రిన్సిపల్ సీతారామ నాయుడు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తరక్రియలు



మన్నెమేల రమణారెడ్డిగారు

(లేబూరు గ్రామం, నెల్లూరుజిల్లా)

తే16-02-2001ది శుక్రవారం పరమపదించినారు.

తే 27-02-2001 ది మంగళవారం నిలుపు

తే 28-02-2001 ది బుధవారం పెద్దకర్మ

లేబూరులోని వారి స్వగృహమునందు జరుగును.

బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

వారి పవిత్ర ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

మన్నెమేల లక్ష్మీకాంతమ్మ - భార్య

మన్నెమేల సుందరరామిరెడ్డి - తమ్ముడు

కుమారులు	-	కోడలు
మన్నెమేల గోపాలరెడ్డి	-	కామాక్షమ్మ
మన్నెమేల కోదండరామిరెడ్డి	-	అరుణమ్మ
మన్నెమేల కోటారెడ్డి	-	హైమావతమ్మ
మన్నెమేల చంద్రశేఖర్‌రెడ్డి	-	శైలజ

కుమార్తెలు	-	అల్లుళ్ళు
పామూరు హైమావతమ్మ	-	వెంకురెడ్డి
దువ్వూరు రాజేశ్వరమ్మ	-	భక్తవత్సల రెడ్డి

మనుమరాళ్ళు

చెన్న నర్మద	-	రాజేష్ (U.S.A.)
పులగం మమత	-	వెంకటరామిరెడ్డి
పోచెంరెడ్డి రాధిక	-	మల్లికార్జునరెడ్డి
కాటంరెడ్డి భార్గవి	-	శ్రీధర్‌రెడ్డి
సూళ్ళూరు సుమతి	-	శివకుమార్‌రెడ్డి
గునపాటి ఉషా	-	రమేష్‌రెడ్డి

మనుమలు

మన్నెమేల ప్రదీప్‌కుమార్‌రెడ్డి	-	సౌమ్యలక్ష్మి (U.S.A.)
మన్నెమేల దేవకుమార్ రెడ్డి	-	హామబిందు (U.S.A.)
మన్నెమేల హరికిరణ్‌రెడ్డి	-	---
పవనకుమార్‌రెడ్డి	-	---
పామూరు శ్రీనివాసులురెడ్డి	-	సునేత్రి
వెంకట శేషారెడ్డి	-	మోహిని
సుధాకరరెడ్డి	-	వసంత
దువ్వూరు శివకుమార్‌రెడ్డి	-	నిర్మల
దువ్వూరు సుబ్బరామిరెడ్డి	-	వసుధ

మన్నెమేల విక్రాంత్ : మునిమనుమడు

Roopa/32108

త్రిశక్తి నిదానం! వాస్తు విధానం!!

పంచభూతాత్మకమైన `వాస్తు' త్రిశక్తి విధానయుతమైనది. ఆకాశం, వాయువు, జలం, అగ్ని, పృధ్వి పంచ భూతాలు. ఈ ధాత్రువుల సమ్మేళనమే మానవ శరీరం. వాస్తు శాస్త్రపరంగా `త్రిశక్తి' యుతం ఎట్లా అయిందో తెలుసుకుందాం. కొన్ని కోట్ల సంవత్సరాల క్రితం సూర్యుని నుంచి విరజిమ్మిన శకలాల నుంచి గ్రహాలేర్పడ్డాయి. ఆ గ్రహాలలో ఒక్క భూమి మీద మాత్రమే జీవకోటి ఆవిర్భవించింది. భూమి పంచభూతాత్మకం అయిన తర్వాత మాత్రమే ఈ గడ్డపై జీవి ఊపిరి పోసుకొంది. సహజ సిద్ధమైన వాయు మిశ్రమ సమ్మేళనమైన ఆకాశం నుంచి జలం (లవణయుతం) ఉద్భవించింది. అగ్ని (హీలియం) వాయు సమ్మిశ్రితం. వాయు, జల, అగ్ని సమన్వితం భూమి.

మానవుడిలో ఈ అయిదు భూతాలు సమానమైన భూమికలు

వాస్తుసంగతులు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 338159

నిర్వహిస్తున్నాయి. హెచ్చు తగ్గుల స్వభావాలు ఏర్పడినప్పుడు ఆయుర్వేదం ప్రకారం పిత్త, వాత, శ్లేష్మాలు ప్రకోపించి శరీరాన్ని అనారోగ్యయుతం చేస్తాయి. పంచ భూతాల వల్ల ప్రపంచమూ అంతే. ఈ రెండింటి స్వరూప, స్వభావ సమన్వితమే `వాస్తు'!

త్రిశక్తియుతం!

ఆకాశం!

గగనం, ఆకాశం శూన్యమని పెద్దల వాక్కు. ఆకాశమనేదానికి ఒక రూపం లేదు. ఆకాశం వాయు సమన్వితం. వాయువు అనేక మిశ్రమ రసాయనాల సమూహం. ఆకాశంలో అగ్ని కూడా ఒక భాగం.

జలం!

ఆకాశంలోని వాయు సమూహం, నీటి ఆవిరుల నుండి జలం ఆవిర్భవించింది. అంచేత వాయువు, అగ్ని జలంలో వున్నాయి.

పృధ్వి!

భూమి అగ్ని నుండి ఆవిర్భవించింది. వాయువులలోని హైడ్రోజన్ ఆక్సిజన్ మిశ్రమాల వల్ల భూమిపై జలం ఏర్పడింది. సముద్రాల్లో బడబాగ్నులు వున్నట్లే భూమి లోపల అగ్ని పర్వతాలు కూడా వున్నాయి.

అంచేత పంచభూతాలలో ఆకాశం, జలం, పృధ్వి ప్రధానమైన అంగాలనీ; వాయువు, అగ్ని మాధ్యమిక రూపాలనీ, అవి మూడింటిలోనూ అంతర్భాగాలన్న ధర్మసూక్ష్మం మనకు అర్థమవుతుంది.

. త్రిశక్తి, త్రిగుణ, త్రిరూపాత్మకమైన శక్తులను గురించి తెలుసుకుందాం.

బ్రహ్మ స్వరూపం:

సృష్టి నిదానమైన బ్రహ్మ ఆకాశాధిపతి. సకల పదార్థ సృష్టి ఆకాశం (శూన్యం) నుంచే సంభవించినదన్న శాస్త్రజ్ఞుల సిద్ధాంతానికి నిరూపణగా ప్రాచీన శాస్త్రాలు `సృష్టి' కర్త బ్రహ్మను ఆకాశాధిపతిని చేశాయి. అందువల్లే అతను పద్మనాభుని నాభి కమలం నుంచి ఆకాశంలో దర్శనమిస్తూ వుంటాడు. నిజానికి భూమిలాంటి అనేక గ్రహాలు ఆకాశం నుంచే (విశ్వం) ఆవిర్భవించాయి.

విష్ణు స్వరూపం!

నారాయణ శబ్దంలోని నారా అనే పదానికి నీరు అని అర్థం. నారాయణుడంటే నీటిలో నివసించువాడని అర్థం. అందువల్లే శ్రీకృష్ణుని బెట్ ద్వారక (గుజరాత్) సముద్రంలో జరిపిన పురావస్తు త్రవ్వకాల్లో `సముద్ర నారాయణ' ఆలయం బయల్పడింది. విష్ణువు సముద్రాధిపతి, శేషసర్పవాహనుడు. ఇది జ్వల సభవ, స్వరూపశక్తి.

శివరూపం!

ఆకాశం, జలం తర్వాత భూమి మూడవది. భూనాథుడు శివుడు. పృధ్వి అతని స్వంతం. పైగా అతను భూత గణాధి నాథుడు. హిమవత్పర్వత పంక్తి విహారి. అట్లా శివుడు పృధ్వి అధిపతి. ఇవే త్రిలోకాలయ్యాయి. వీరు త్రిమూర్తులయ్యారు. బ్రహ్మపదార్థం విజ్ఞాన శాస్త్ర రహస్యయుతమైనది. అనంత ఆకాశం భగోళాన్ని గురించి తెలుసుకోవడం అంటే అనంత జ్ఞానాన్ని గురించి తెలుసుకోవడం. విష్ణు పదార్థం జలవిజ్ఞానం. భూమికి మూడొంతులకు మించివున్న అపారజ్ఞాన సమూహం.

శివపదార్థం వాయుజల అగ్ని సమన్వితం. శివ జటాజూటంలో గంగ, త్రినేత్రలలో అగ్ని, మకుటాభరణమైన చంద్రుడిలో వాయువులు `శివతత్వ' విశ్లేషణకు నిరూపితాయి.

వాస్తు విశ్లేషణ!

గృహవాస్తు పరిధిలో మొదట దోషాలను విశ్లేషించాలి. త్రిశక్తి, త్రిగుణాత్మకమైన వస్తువు ఈ విధంగా ఆకాశ, జల, పృధ్వీతత్వాలను ఇముడ్చుకొంది.

ఉపరితల దోషాలు

ఆకాశం ఇంటి ఉపరితలమే. ఈ దోషాలలో దిక్‌దోషాలు, ఉచ్ఛనీచ స్థితులు ముఖ్యమైనవి. వీటి నివారణకు అంటే, శ్లాబు, రేకులు, గడపలు, దూలాలు, వంటి దోషాలకు బ్రహ్మ, గరుడ, సుదర్శన, మరుత్ శీతలయంత్రాలను ఆయా యజమానుల `రాశులను బట్టి వాడుకొంటే పై దోషాలు పరిహరింప బడతాయి.

జలదోషాలు!

గృహానికి, వ్యాపార సముదాయాలకు వున్న జలదోషాలు విష్ణు స్వరూపమైన మత్స్య, కూర్మ, సూర్య, వరుణ యంత్ర ప్రతిష్టల వల్ల దోషాలు పరిహరింపబడతాయి.

భూదోషాలకు

స్థల, దిక్‌దోషాలకు శివ స్వరూపమైన, విఘ్నేశ్వర, శక్తి, నృసింహ, పాశుపత, రుద్ర యంత్ర ప్రతిష్టలు భూదోషాల్ని నివారిస్తాయి. ఈ విధంగా త్రిశక్తి స్వరూపం ఆకాశం, జలం, పృధ్వి తత్వాల్లో ఇమిడి వుంది. బ్రహ్మ, విష్ణు, శివ స్వరూపాల విశ్లేషణయిది.

ఈ తత్వాలను తెలుసుకొని దోషపరిహారార్థం ఆయా యంత్రాల్ని ప్రతిష్టించుకోవాలి. యంత్రాల వెనుక యింతటి కథ వుంది. *

పట్టదేమి

5వ పేజీ కొరవ



లయ కళానిలయం సాంస్కృతిక కార్యక్రమంలో రంగస్థల నటుడు ఆంజనేయరాజును సన్మానిస్తున్న డిసిఆర్వో వెంకటరత్నం, సంగమేశ్వర శాస్త్రి ఫోటోలో వీర్ము, ఖలీల్ బాషా కూడా వున్నారు.

చంద్రశేఖరరెడ్డి విమర్శించారు. బడ్జెట్‌లో ప్రభుత్వ జిత్తుల మారితనం స్పష్టంగా కనిపిస్తుంది. నేరుగా పన్నులు వడ్డించక పోయినా, లోపాయికారిగా వినియోగ ఛార్జీలతో సామాన్య ప్రజల నెత్తిన పెనుభారం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసుకొందన్నారు. తన ఆరేళ్ల పరిపాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వ అప్పుల్ని మూడింతలుగా పెంచాడు. ఆయన జనాకర్షక పథకాలపై చూపుతున్న శ్రద్ధను వ్యవసాయ, విద్యా, పారిశ్రామిక రంగాల వంటి ప్రాధాన్యతా రంగాలపై చూపెట్టక పోవడం శోచనీయమన్నారు. ఆచరణలో విఫలమైన ఆదరణ, జన్మభూమి పథకాలపై కేటాయింపు జరపడం చూస్తుంటే, ప్రభుత్వానికి ప్రచారంపై మక్కువ తీరలేదనిపిస్తుందన్నారు. 2వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కూడుకొన్న వెలుగొండ ప్రాజెక్టుకు 4.80 కోట్ల రూపాయలు కేటాయించడాన్ని చంద్రశేఖర్‌రెడ్డి ఆక్షేపించారు.

అథ్లెటిక్స్‌లో కావలికి జాతీయస్థాయి గుర్తింపు

కావలి మాగుంట మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని వేమారెడ్డి సరిత జాతీయ స్థాయిలో జరిగిన నాలుగు కిలోమీటర్ల పరుగు పందెంలో 10వ స్థానం సాధించింది. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన విలేఖరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ టి.ఉమ మాట్లాడుతూ గతంలో యూనివర్సిటీ స్థాయిలో జరిగిన పోటీలలో 1500 మీటర్లు, 800 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందాలలో సరిత ప్రథమ స్థానం సాధించిందన్నారు. గుడివాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో 3కిలో మీటర్ల నడకలోనేగాక 1500, 800 మీటర్ల పరుగు పందెంలోనూ ప్రథమ స్థానంలో నిల్చిందన్నారు. గత నెలలో మంచిర్యాలలో జరిగిన జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలలో 4కిమీ పరుగు పందెంలో ప్రథమ బహుమతి పొందిందన్నారు. ఈ నెల 4వ తేదీ రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో జరిగిన జాతీయ స్థాయి 4 కి.మీల పరుగు పందెంలో పదవ స్థానాన్ని పొందిందన్నారు. విలేఖరుల సమావేశంలో క్రీడాకారిణి సరిత కూడాపాల్గొన్నారు.

మార్చిలోగా పనులు పూర్తి చేయాలి

నెల్లూరు, ఒంగోలు, తిరుపతి పార్లమెంట్ సభ్యులు తమ కోటా క్రింద జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు కేటాయించిన నిధులతో చేపట్టిన పనులను మార్చి నెలాఖరుకల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.ప్రవీణ్‌కుమార్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 20తేది కలెక్టరేట్‌లోని గోల్డన్ జూబ్లీ హాల్‌లో పంచాయతీరాజ్, ఇరిగేషన్, రోడ్లు, భవనాలు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమావేశమై పలు సూచనలిచ్చారు. డాక్టర్ రాజేశ్వరమ్మ 556 పనులకు 8.17కోట్లు మంజూరు చేయగా 415 పనులు, 4.92 కోట్ల ఖర్చుతో పూర్తయ్యాయన్నారు. బంగోలు ఎమ్పీ బలరాం 114 పనులకు 1.74కోట్లు మంజూరు చేయగా 71 పనులు 86లక్షలతో పూర్తయ్యాయన్నారు. తిరుపతి ఎమ్పీ వెంకటస్వామి 477 పనులకు 3.90 కోట్లు మంజూరు చేయగా, 228 పనులు 1.8కోట్ల ఖర్చుతో పూర్తయ్యాయన్నారు. అభివృద్ధి పనులు పూర్తయిన వెంటనే పార్లమెంట్ సభ్యులకు, తనకు తెలియజేసి అనుమతి పొంది ప్రారంభోత్సవాలు చేయించమన్నారు. ఎమ్పీ నిధులతో జరిగే పనుల పురోగతిని ప్రతి పదిహేను రోజుల కొకసారి సమీక్షిస్తానన్నారు. సమావేశంలో ముఖ్య ప్రణాళికాధికారి సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

THE UNDISPUTED LEADER
KING AMONG CEMENTS
Priya Cement
43 / 53 / Coastal King / Super Grade Cement

బొమ్మల బిగికౌగిలి భలే!భలే!!

మీనా అ'మాయకత్వం'

మీనాకు ఇప్పటికీ పక్కలో బొమ్మలను కౌగలించుకొని పడుకొంటే గాని నిద్రరాదట. నాకు ఎందుకోగానీ చిన్నప్పటి నుంచీ పక్కలో ఎలుగుబంటి బొమ్మను పెట్టుకొని, ఆ బొమ్మను కౌగిలించుకొని నిద్ర పోవడం అలవాటు. ఆ కబిన్స్ అయితే అది చూసి వెక్కిరించేవారు. నా ఫ్రెండ్స్ అందరూ నాకు రకరకాల బొమ్మలు గిఫ్ట్‌గా ఇస్తుంటారు. ఆ బొమ్మలన్నింటినీ నా బెడ్ రూంలో పెట్టుకుంటాను. కుందేళ్ల బొమ్మలు, ఎలుగుబంట్లు, పిల్లి పిల్లల బొమ్మలు, అన్ని రకాల సాఫ్ట్ టాయ్స్ వున్నాయి. వాటన్నిటినీ చూస్తూ పడుకోవడం నాకు అలవాటు. ఒక్క ముక్కలో చెప్పాలంటే నాకంటూ నాదంటూ ఒక అందమైన బొమ్మల ప్రపంచముంది. ఆ ప్రపంచంలో అతుకుపెట్టి హాయిగా నిద్రపోతానని మీనా వివరించింది.

కలిసొచ్చిన అదృష్టం

సూపర్ డ్యూపర్ హిట్ సినిమా `కహోనా ప్యార్‌హై' చిత్రంలో ముందు హృతిక్‌కు జంటగా కరీనా కపూర్‌ను ఎంపిక చేశారట. కానీ ఈ చిత్రంలో హృతిక్ కంబినే ఎక్కువయ్యిందని

కొనవ 11వ పేజీలో



శ్రీవాలికోరిక చిత్రంలో హీరో వికాస్, హీరోయిన్ మణిచందన, దర్శకుడు సింగం సుధాకర్ రెడ్డిలతో నెల్లూరియుడు పద్మశ్రీ నటుడు అంజనేయ రాజు

మంచిపెళ్లాన్ని కాలేనేమో?

శిల్పాశెట్టి సంశయం

హీరో అక్షయ్‌కుమార్ ప్రేమలో పడి, అతను దూరమై ఇప్పుడిప్పుడే కోలుకొంటున్న శిల్పాశెట్టి ప్రస్తుతం తనకు కాబోయే భర్త ఎలా వుండాలో నిర్ణయించుకొని షరతులు పెడుతోంది. కాబోయే మొగుడు పొడుగ్గా, మామూలుగా కనిపించే వ్యక్తయితేచాలు. చూపులకు బాగా కనిపించే వాళ్ల సంగతి నాకు ఇప్పటికే బాగా అర్థమైంది. బాగా కనిపించేవారి మనసులు అంత బాగా వుండవు. అంతా మలినం అదొక మాయ మర్మాల లోకం. పైగా వారి దృష్టంతా ఎప్పుడూ మరో అమ్మాయి మీదే వుంటుంది. నన్ను అభిమానించేవాడు నన్ను బాగా ప్రేమించాలి, ఆత్మీయత ప్రదర్శించాలి. విశ్వాసపాత్రుడుగాను, కాస్త హాస్యస్ఫూర్తి గలవాడై వుండాలి. అటువంటి భర్తకు నేను గొప్ప భార్యను కాకపోయినా `డీసెంట్ వైఫ్'గా వుండగలను. నాకు పిల్లలంటే చాలా ప్రేమ కనుక, నా పిల్లలకు చక్కని తల్లిని కూడా కాగలనంటుంది శిల్పా. మరి శిల్పను ప్రేమించే వారెవరు?

సాధించాల్సింది ఎంతో వుంది!

ఒకప్పుడు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున వంటి పెద్ద హీరోలతో కలసి నటించాలని తనకు మదిలో కోరిక వుండేదని హీరోయిన్ రోజా చెప్పింది. ఈ విధంగా కలసి నటించడం వల్ల కొంత స్టార్‌డమ్ వస్తుంది; వచ్చింది

కొనవ 11వ పేజీలో

ఆకతాయిలకు మనోజ్ 'మసాజ్'

హీరో మనోజ్ బాబోపెయి ఈ మధ్యనే ఫిజాఫేమ్ నేహాతో కలసి ముంబాయిలో ఓ హోటల్‌కు వెళ్లాడు. ఇద్దరూ కలసి భోజనం చేస్తుండగా వాళ్లను చూసిన కొందరు ఆకతాయిలు, దూరంగా వున్న టేబుల్ దగ్గర నుంచి లేచి వీళ్ల టేబుల్ వెనుక చేరి షరా మామూలుగా కామెంట్స్ మొదలు పెట్టారు. మనోజ్ ఒకటి రెండుసార్లు వాళ్లకేసి కొర కొర చూశాడు. అయినా వాళ్లు కనువిందు ఆపలేదు. ఇంక కోపం పటలేక, హఠాత్తుగా లేచివెళ్లి ఆ కుర్రాళ్లలో ఒకడి కాలరు పట్టుకొని రెండిచ్చాడు. ఆ తర్వాత వాళ్లు తిరగబడ్డంతో అచ్చం ఫైటింగ్ సీన్ అయిపోయింది. నేహా నివ్వెరపోయి చూస్తోంటే మనోజ్‌వాళ్లను తుక్కుగా చితకబాది హోటల్ యాజమాన్యానికి అప్పగించాడు. అక్కడ నేహా కాకుండా ఎవరున్నా ఇదే విధంగా రియాక్టయ్యే వాడినని హీరోలా ఫోజిస్తూ చెప్పాడు మనోజ్.

ప్రేమలేఖలతో ఉక్కిరి బిక్కిరి

తనకు ప్రతి రోజూ కట్టలకొద్ది ప్రేమలేఖలు పోస్టులో వస్తున్నట్లు

హైదరాబాదు సినిమా వార్తలు

హీరోయిన్ రాశి చెప్పింది. ఎక్కువ మంది వాళ్ల పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను పంపిస్తూ పెళ్లి చేసుకోవాలని వుందంటారు. మరి కొందరు రోజుకో ఉత్తరం అందేలా పోస్ట్ చేస్తూ తమ ప్రేమను తెలియజేస్తారు. ఇంకొంత మంది ఏకంగా రక్తంతో ఉత్తరాలు వ్రాయడం ద్వారా తమ ప్రేమను వ్యక్తం చేయాలనే ప్రయత్నం చేస్తుంటారు. తాను తమిళంలో తొలిసారిగా హీరోయిన్‌గా నటించినప్పుడు ఓ అబ్బాయి ప్రేమిస్తున్నానంటూ నా మీద కవితలు వ్రాసి ఒక పెద్ద సైజు బండిల్ పంపించాడు. అది ఓ చక్కని బహుమతి. ప్రేమంటే పెళ్లికి ముందు దొరికే గొప్ప ఫ్రెండ్‌షిప్ అని, ఒకరి భావాలను మరొకరు పంచుకొని తద్వారా పెళ్లి తర్వాత ఎటువంటి ఒడుదుడుకులు రాకుండా చూసుకోగలిగే వారే నిజమైన ప్రేమికులని రాశి వివరించింది.

రుసరుసలాడుతున్న ఐశ్వర్య!

దర్శకుడు యాష్‌చోప్రా పేరు చెబితేనే ఐశ్వర్యరాయ్ రుసరుసలాడుతోంది. యాష్‌చోప్రా తీసిన `మొహబ్బతే'లో ఆమెకు అవకాశం కల్పించాడు. మరింక రుసరుసలాడడానికి కారణం ఏమిటని సందేహమా? మరి వచ్చిన ఇబ్బందంతా మొహబ్బతే సినిమా వల్లే మరి. ఈ సినిమాలో తన పాత్ర చాలా చిన్నదే అయినప్పటికీ ఆమె సరిపెట్టుకొంది. కనీసం వచ్చే సినిమాలోనైనా తనను యాష్‌జీ, హీరోయిన్‌గా తీసుకోకపోతారా అని ఆశపెట్టుకొంది. కానీ `ముఝ్‌సే దోస్తీ కరోగే' పేరుతో తాను తీస్తున్న కొత్త సినిమాకు యాష్‌జీ ఏం కారణం వల్లనో ఐశ్వర్యారాయ్ పేరు మాత్రం పరిశీలించనే లేదు. దీంతో యాష్‌చోప్రాతో మునుపటి మొహబ్బతే (ప్రేమ) ఎందుకంటూ నఫ్రతే (ద్వేషాన్ని) ప్రదర్శిస్తుంది.

భరించలేనిది 'మురారి' సుత్త!

"మురారి" చిత్రం కథ రెండు అంశాల మీద పయనిస్తుంది. ఒకటి దేవతారాధన. రెండవది మురారి, వసుంధరల ప్రేమ నివేదన. కథ పంతొమ్మిదవ శతాబ్దంతో ప్రారంభమవుతుంది. ఆ కాలంలో ఒక శ్రీమంతుడు తన విలాసాలకు తన ఆస్తిపాస్తులను దుర్వినియోగం చేస్తాడు. సిరి సంపదల మీద దురాశతో ఆనాటి ఇద్దరు బ్రిటిష్ అధికారుల అండదండలతో ఆ శ్రీమంతుడు ఆ ఊళ్లో వెలసివున్న కాళీ దేవి నగలను దోచుకునేందుకు ప్రయత్నిస్తాడు. కాళీదేవి ఆగ్రహానికి బ్రిటీషు అధికారులిద్దరూ దగదగ మండిపోతారు. కాళీదేవి ఉగ్రరూపం దాడికి అల్లాడి ఆ శ్రీమంతుడు చనిపోతాడు ప్రతి నలభై ఎనిమిదేళ్లకు ఒకరు ఆ శ్రీమంతుని కుటుంబంలో చనిపోతారని దేవి శపించిందని దేవి పూజారి చెప్తాడు. నలభై ఎనిమిది సంవత్సరాల తర్వాత అవాడు చనిపోయిన శ్రీమంతుడి తమ్ముడు హఠాత్తుగా చనిపోతాడు. దాంతో దేవి శాపం నిజమేనని ఆయన భార్య నమ్ముతుంది. ఆ తర్వాత కథ వర్తమానంలోకి అడుగుపెట్టుంది. మరలా నలభై ఎనిమిది సంవత్సరాలు పూర్తవుతుంది. దేవి శాపానికి ఆ కుటుంబంలో మరెవ్వరూ బలికాకుండా చేసేందుకు ముసలి వితంతువు దేవి పూజలు పెద్ద ఎత్తున చేయిస్తుంది. అఖండ జ్యోతులు వెలిగిస్తుంది. యజ్ఞాలు చేయిస్తుంది. కుటుంబ సభ్యుల జాతకాలు పరిశీలింపజేస్తుంది. ఆ కుటుంబంలో ఎదుగుతున్న

చిత్రసమీక్ష

గీద్దలూరు గోపాలరావు

శ్రీమంతుడూ, చలాకీ కుర్రవాడు మురారి (మహేష్‌బాబు) దేవి ఆగ్రహానికి బలవుతాడని భయపడుతుంది. మురారి అంటే ముసలి వితంతువుకు ప్రాణం. మురారి, ఆమెను ముద్దుగా శబరి అని పిలుస్తుంటారు. మురారిని ఎలాగైనా బ్రతికించుకోవాలని శబరి దేవిపూజలు చేస్తుంది.

ఈ పూజలు ఇలా నిర్విరామంగా సాగుతూ వుండగా, మురారి తన మేనమామ కూతురు వసుంధరతో ప్రేమ కలాపాలు జరిపి పెళ్లి దాకా తీసుకొస్తాడు. మురారి వసుంధరను పెళ్లి చేసుకొనేందుకు శబరి అంగీకరించదు. ఎందుచేతనంటే మురారి దేవి శాపానికి గురై చనిపోతే వసుంధర తనలా వితంతువవు తుందని శబరి భయం. ఆమె మాట ప్రకారం మురారి పెళ్లి మానుకుంటాడు. వసుంధరను ఆమె మేనమామ కొడుకుకిచ్చి పెళ్లి జరిపేందుకు ప్రయత్నాలు జరుగుతాయి. వసుంధరను ఆమె ఇంట్లో బంధించి బాధిస్తున్నారని తెలిసి ఆమెను రక్షించేందుకు ఆమె ఊరు వెళ్లాలనుకుంటాడు మురారి. ఆ రోజు మురారికి చావు గండం వుందని తెలుసుకుంటారు పూజారి, శబరి. దేవి ఉత్సవ విగ్రహాన్ని చేతుల్లో వుంచుకొని మురారి ఊరంతా ఊరేగిస్తే ఆ గండం తప్పుతుందని నిర్ణయిస్తాడు పూజారి. దాంతో శబరి, మురారి మీద వత్తిడి తెస్తుంది. మురారి, వసుంధరను రక్షించి వచ్చి ఊరేగింపు చేస్తానని పోతాడు. వసుంధరను రక్షించి జీపులో తీసుకొస్తుండగా ఆమెను పెళ్లి చేసుకోదలచిన వ్యక్తి గునపంతో మురారి కడుపులో పొడు

కొనవ 11వ పేజీలో

పెండ్లి పట్టుచీరల నిలయం "చందన"
కంచి పట్టు చీరలు, గద్వాల్, ధర్మవరం,
వెంకటగిరి, ఫ్యాన్సీ, హ్యాండ్‌లూమ్ చీరలు
వేలాది రకాలు
అత్యంత తక్కువ ధరలకే
సూటింగ్స్ :: షర్టింగ్స్ :: రెడీమేడ్స్
చందన బ్రదర్స్
లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూమ్
జి.టి. రోడ్, ఫోన్: 323420
నెల్లూరు
WE ACCEPT ALL BANK CARDS

వారఫలాలు


24-2-2001 తేది నుండి 2-3-2001 తేది వరకు వృషభంలో గురు, శనులు; మిథునంలో రాహువు; వృశ్చికంలో కుజుడు; ధనుస్సులో కేతువు; మకరంలో బుధుడు; కుంభంలో రవి; మీనంలో శుక్రుడు; కుంభ, మీన, మేష, వృషభాలలో చంద్రుడు.



మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం)

వృత్తి, వ్యాపార రంగాల వారికి ఆదాయం తగ్గిపోయి ఖర్చులు పెరుగుతాయి. మిగిలిన వారికి సామాన్య ఆదాయం. అనవసరమైన ఆలోచనలు; మనస్తిమితం లేకపోవడం, కారీరక బాధలుంటాయి. సంబంధ నిర్ణయాల వంటి శుభకార్య నిర్ణయాలు జరుగ వచ్చును. రావలసిన బాకీలు లభించడం జరుగ వచ్చును. ఉద్యోగ బాధ్యతల భారం పెరుగుతుంది. అధికార వర్గాల అనుకూలత బాగుంటుంది. కుటుంబ సౌఖ్యం ఉంటుంది.



వృషభం

(కృత్తిక.2,3,4పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2 పాదాలు)

ఈ రాశి వారికి ఆర్థికంగా బాగుంటుంది. వృత్తి, ఉద్యోగపరమైన పనిభారం పెరుగుతుంది. అనుకున్న పనులను కొంత వరకు సాధిస్తారు. ఇబ్బందులను, సమస్యలను అధిగమిస్తారు. గృహ, వాహన రిపేర్లు, మార్పులుంటాయి. బంధుమిత్రులకు మాట సహాయం, ధన సహాయం చేస్తారు. రాజకీయ వర్గాలకు కొద్దిపాటి సమస్యలుంటాయి. వ్యాపార వర్గాలకు ఆదాయం బాగుంటుంది.



మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

గ్రహాల దోషస్థితి ఎక్కువ. ఆర్థిక బాధలుంటాయి. అన్ని రంగాలలో ఆదాయం తగ్గుతుంది. అనుకోని ఖర్చులు పైనబడగలవు. బిడ్డల వల్ల సమస్యలుంటాయి. బంధుమిత్రులతో కొద్ది విభేదాలు కలిగి సర్దుకుంటాయి. ఉద్యోగపరంగా పనిభారం వల్ల బాధలు తప్పవు. నూతన పరిచయాలుంటాయి.



కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. ఉద్యోగులకు ఆర్థిక బాకీలు లభిస్తాయి. పెట్టుబడుల మీద, భూముల మీద ఆదాయం ఉంటుంది. రావలసిన బాకీలు గాని, రుణాలుగాని లభిస్తాయి. ప్రభుత్వం మీపై అదనపు బాధ్యతలు మోపుతుంది. శుభవార్తలు వింటారు. ఇల్లు, వాహన మరమ్మత్తులు, వ్యవహారాల పరిష్కారానికి రావడం జరుగుతుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.



సింహం

(మఖ; పుబ్బ; ఉత్తర 1వ పాదం)

కుటుంబ సభ్యులతో వివాదాలు రావచ్చును. ఏదైన వస్తువులు కొనే ప్రయత్నాలు వెనుకబడగలవు. వ్యాపారులు, ఉద్యోగులు తమ పనులు సాధించుకొంటారు. ఉద్యోగులకు బాధ్యతలు పైనబడటంతో పాటు, అధికారుల వల్ల చిక్కులు కూడా వుంటాయి. కొత్తవారితో పరిచయాలు, తొందరపాటు నిర్ణయాలు ఉంటాయి. ఆత్మీయులైన వారికి ఆరోగ్యం సరిగా ఉండదు. రియల్ ఎస్టేట్స్, కమీషన్ వ్యాపారాలు బాగుంటాయి. వాహనాల వల్ల నష్టాలు, బాకీదారులతో తగాదాలు రావచ్చును. కుటుంబ సౌఖ్యం తక్కువ. శుభకార్య నిర్ణయా[illegible]ుగ వచ్చును. ఆదాయం సా[illegible]



కన్య

(ఉత్తర2,3,4పాదాలు; హస్త;చిత్త1,2పాదాలు)

ఆదాయం సంతృప్తికరంగా ఉంది, రావలసిన బాకీలు వసూలు జరుగవచ్చును. అధికార వైభవం, సమస్యలను తెలివితేటలతో పరిష్కరించడం చేస్తారు. పెట్టుబడుల మీద, కమీషన్ వ్యాపారాల మీద, భూముల మీద నుండి ఆదాయం వస్తుంది. దైవ కార్యాలలో పాల్గొనడం, సాంస్కృతిక కార్యాలలో పాల్గొని సత్కారాలు పొందడం, విధి నిర్వహణలో ప్రశంశలు పొందుతారు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. వారం మధ్యలో కొద్ది అనారోగ్యం, శుభకార్యాలు నిర్ణయం కావడం జరుగుతుంది. క్రయ విక్రయ లాభాలు, పనులు సకాలంలో జరగడం ఉంటుంది.

పంచాంగం

ఫిబ్రవరి తిథులు

ఫాల్గుణ శుద్ధ

తేది 24శని పాడ్యమి రా2.45గం.వ
తేది 25 ఆది విదియ రా4.15గం.వ
తేది 26సోమ తదియ రా5.15గం.వ
తేది 27మంగళ చతుర్థి ఉ5.40గం.వ
తేది 2 బుధ పంచమి ఉ5.40గం.వ

మార్చి

తేది 1 బెస్త షష్టి ఉ 5.05 గం.వ
తేది 2 శుక్ర సప్తమి ప3.30 గం.వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,



తుల

(చిత్ర 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

కుటుంబ వ్యక్తులతో భేదాభిప్రాయాలు రావచ్చును. ఆరోగ్యం లోపిస్తుంది. కుటుంబ సభ్యుల వల్ల ఖర్చులు పెరుగుతాయి. విసుగు, క్రమ ఎక్కువగా ఉంటుంది. ఆదాయం సరిగా ఉండదు. అంచే రుణాలు లభిస్తాయి. విలువైన వస్తువులు కొనవలసి వస్తుంది. ఇంటి రిపేర్లు, వాహన రిపేర్లుంటాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.



వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

వ్యవహారాలను సమర్థవంతంగా నడిపి, ఒక పద్ధతిలో ప్రయోజనాలను పొందుతారు. బంధుమిత్ర వర్గాలలో భేదాభిప్రాయాలు వచ్చి, సర్దుకుంటాయి. రాజకీయ పలుకుబడి పెరుగుతుంది. ఆదాయం బాగానే వుంటుంది. వృత్తి, వ్యాపార విస్తరణ అవకాశాలు, భూములపై ఆదాయం లభిస్తుంది. బిడ్డల వల్ల ఖర్చులుంటాయి.



ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

వైజ్ఞానిక, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం, ప్రయాణాలు చేయవలసి రావడం, కొత్త పరిచయాల వల్ల ఉత్సాహం ఉంటుంది. శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పెట్టుబడి రంగాల వారికి, కమీషన్‌దార్లకు మంచి ఆదాయం పొందుతారు. ప్రభుత్వపరమైన సహకారం, బాకీలు వసూలు కావడం జరుగుతుంది.



మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1,2 పాదాలు)

దైవ కార్యాలలో, సారస్వత కార్యాలలో పాల్గొంటారు. ఆర్థికస్థితిలో లోపం కనబడుతుంది. అనుకున్నంత ఆదాయం లభించదు. పనులు కూడా సరిగా జరుపుకోవలేక పోతారు. సన్నిహితులతో విభేదాలు కలిగి మరల సర్దుకుంటారు. కుటుంబ సభ్యుల అనుకూలత బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకొనే ప్రయత్నాలు అందినట్లే అంది తప్పిపోతాయి. బాధ్యతలు పెరిగి, విధి నిర్వహణలో ఇబ్బందులు పడతారు. క్రయవిక్రయాలు వాయిదా వేసుకోంటే మంచిది.



కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

సమస్యలన్నీ మెల్లగా సర్దుకుంటాయి. ఉద్యోగులు బాగా శ్రమపడతారు. బాధ్యతలు కష్టతర మౌతాయి. రాజకీయంగా ప్రాబల్యం పెరుగుతుంది. లావాదేవీలు జరిగినా ఆదాయం స్వల్పంగా ఉంటుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. అవసరాలకు రుణం చేసి మరల తీరుస్తారు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.



మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆర్థిక పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. ఆదాయనికి తగిన ఖర్చులుంటాయి. నూతన వస్తువులు కొంటారు. పేర్లు, పెట్టుబడులపై ఆదాయం ఉంటుంది. ఉద్యోగులకు అధికారుల సహకారం బాగుంటుంది. రాజకీయ వర్గాలకు ఇబ్బందులుంటాయి. కళా, సాంస్కృతిక రంగాల వారికి ప్రోద్బలం. వారాంతంలో వస్తు నష్టం. ఉద్యోగపరంగా సలుగుతారు.

జనవాణి

3వ పేజీ కొరవ

జీవితాలు నీటి బుడగలని ఇటీవల ఎన్నో దుష్టాంతాలు నిరూపించాయి. నిద్రపోయే వాడు మళ్లీ మరుసటి రోజు సూర్యోదయాన్ని చూస్తాడా? లేదో తెలియదు. గుజరాత్‌లో భూకంపం సంభవించగానే కుల, మత, వర్గ ప్రశక్తి లేకుండా వేలాది మంది రక్తదానం చేసి అక్కడి వారిని ఆదుకొని మానవత్వం ముందు మతం గొప్పదికాదని చాటారు. దీనివల్ల ఎందరి ప్రాణాలో నిలబడ్డాయి. ఇటువంటి దశలో ఇంకా పెద్దలు కులకట్టుబాట్లు, మతాల అడ్డుగోడలతో తిరిగి ప్రాణం పోసే శక్తిలేని ప్రేమికుల ప్రాణాలను తీయడం భావ్యం కాదు. పెద్దల మనసులు మారాలి.

నెల్లూరు *సోలా జానకీదేవి*

మూలపేటకు టౌన్‌బస్సులు రావా?

ఆర్టీసు నడుపుతున్న టౌన్ బస్సుల రూట్లలో ఎన్నో బస్సులు మూలపేట మీదుగా వెళ్లాలి. కాని ఈ వైపుగా బస్సులే రావడం లేదు. ఏ ఒక్క టౌన్‌బస్సు మీద కూడ మూలపేట పేరు కనబడడం లేదు. మూలపేట అంటే ఎక్కడని చెప్పి మద్రాస్ బస్టాండ్, రమేష్‌రెడ్డి నగర్ సెంటర్లలో దింపి పోతారు. ఆర్టీసు, ఎస్పీ ఈ వ్యవహారమై తగిన చర్యలు తీసుకొని ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలి.

[illegible]

ఎస్పీకి కృతజ్ఞతలు

నెల్లూరు టౌన్ మండపాల వీధిలోని మా స్వంత ఇంటిని 17 సంవత్సరాల క్రితం కోటీశ్వరుడైన మహారాష్ట్ర బంగారు వ్యాపారి తీసుకొన్నాడు. తనకు మా యింటిని అమ్మనందుకు క్రోధంతో ఆ ఇంటిని వేరేవాళ్లకు సబ్‌లీజుకిచ్చాడు. ఆ ఇంటికి బాడుగివ్వక, చిన్నబజారులో రౌడీదర్బార్ నిర్వాహకుడు చర తన దగ్గర తాళాలు పెట్టుకొని, అప్పటి ట్రైటౌన్ ఎస్ఐ దిలీప్‌కుమార్ అండతో నానా తిప్పలు పెడుతుండినారు. ఈ విషయాన్ని ఎస్పీ శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మూడు నిమిషాల్లో సమస్యను పరిష్కరించి మా ఇంటికి విముక్తి ప్రసాదించారు. నాలాంటి నిస్సహాయులకు అండగా వుంటున్న ఎస్పీకి నా కృతజ్ఞతలు.

చినపడుగుపాడు *వి.వెంకట రమణారెడ్డి*

రైల్వే స్టేషన్ రోడ్డును బాగుపరచండి

నెల్లూరు రైల్వే స్టేషన్‌కు వెళ్లే రోడ్డు పరమదరిద్రంగా తయారై వుంది. కొన్ని వందల మంది రోజూ రైల్వే స్టేషన్‌కు వస్తుంటారు, పోతుంటారు. అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఈ రోడ్డుపై ప్రయాణిస్తుంటారు. కాని సింహపురి హోటల్ దగ్గర నుంచి స్టేషన్ వరకున్న అధ్వాన్నపు రోడ్డు గూర్చి ఎవరికి పట్టక పోవడం బాధ్యతా రాహిత్యాన్ని గుర్తుకు తెస్తుంది. ఈ రోడ్డు మూలంగా నెల్లూరీయుల పరువు పోతుంది. అధికార పార్టీ నేతలు ఈ రోడ్డు విషయమై పట్టించుకొంటే బా[illegible]ుంది.

[illegible]దరాబాద్ *కె.శ్రీనివాసులు*

గ్రామాల్లో చీటీల లీడర్ల ఆగడాలు

జిల్లాలో ప్రతి గ్రామం, పట్టణంలో చీటిలు నిర్వహించే వారు అక్రమంగా లక్షాధికారులై పోతున్నారు. చీటీలు కట్టేవారు బికారులుగా మారిపోతున్నారు. ముఖ్యంగా సైదాపురం మండలం కలిచేడు గ్రామంలో మైకా కార్మికులు లెక్కువ. వీరి వద్ద చీటిలు కట్టించుకొనే వ్యక్తులు కట్టించుకొనే సమయంలో బాగానే వుంటారు. పాడిన తర్వాత డబ్బులు సరిగా ఇవ్వరు. గందరగోళాలు సృష్టిస్తున్నారు. వీరిపై పోలీసులు తగిన చర్యలు తీసుకోమని మనవి.

కలిచేడు *షేక్ మహబూబ్ బాష*

బమ్మార్లైతుకు అభినందనలు

సాధు స్వభావంతో కొంత మందికే పరిమితమైన పత్రికగా బమ్మార్లైతుకు ఓ ముద్ర వుండేది. కాని చిత్రంగా ఇటీవల కాలంలో అనేక కుంభకోణాలను వెలికి తీస్తుంది. ఆలోచనాత్మక సంపాదకీయాలు, అధికార్లు, నాయకుల ధోరణి మార్చుకొనే వార్తలు, జిల్లా సమగ్ర సమాచారంతో ప్రత్యేక బాణీ సంతరించుకొంది. నీతి, నిజాయితీగా పత్రిక బాణీ కొనసాగినంతకాలం ప్రజలే పత్రికకు అండగా వుంటారు.

నార్తురాజుపాళెం ఎన్వీ సుబ్బారావు

అధికార్ల ధోరణి మారాలి

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అధికార యంత్రాంగం నడవడిక బాగోలేదు. తెల్లారింది మొదలు అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యేల ఇళ్ల ముందు నిలబడుతున్నారు. ఇది ప్రజాస్వామ్య మనుగడకు హానికరం. అధికార్లు ఏ పక్షీయుల వైపు న్యాయ ముంటే ఆ వైపు పని చేయాలి గాని, ఒకరిని భుజాన వేసుకొని బొప్పిగట్టే వరకు మోయకూడదు. అధికార్లు తమ ధోరణి మార్చుకోకుంటే భ్రష్టుపడతారు.

నెల్లూరు *టి.వి.నారాయణ*

50 ఏళ్లక్రితం

3వ పేజీ కొరవ

నియమించారు. వెంకన్న అంటే తిరుపతి వెంకన్న కాదండోయ్! జాగ్రత్త.

ఆషమాలీ

ఉదయగిరి తహశీల్దారు ఆషమాలీ సాహెబు గారిని సస్పెండ్ చేసినట్లు గతవారం వినిపించాం. ఈ వారంలో ఆ సస్పెండ్ రద్దు ప్రయత్నాలు జరుగుతున్నట్లు వింటున్నాము. మొదట సస్పెండ్ చేయక పోవడానికి కారణం? తర్వాత సస్పెండ్ చేయడానికి కారణం? ఇప్పుడు తిరుగా ఆ సస్పెండు రద్దు కావడానికి కారణం?

అబ్బ! అబ్బ!! పబ్లికు కళ్లల్లో దుమ్ముకొడుతున్నారయ్యా! ఏ.సి. రెడ్డికి, పి.కె.రెడ్డికి, నవయుగానికి, నెల్లూరు న్యూస్‌కు, సింహపురికి, నెల్లూరు జిల్లా రైతు సంఘానికి, నెల్లూరు జిల్లా జమీన్‌రైతు సంఘానికి పట్టనప్పుడు మాకు మాత్రం ఎందుకయ్యా ఈ దురద?

దొంగ నల్లమందు పర్మిట్లు పట్టుబడుట

22.2.51 తేది తహశీల్దారు నారాయణరావు గారు డిప్టితహశీల్దారు చలపతిరావు గారు సంతపేటలోని దొండా దొరస్వామి ఇంటిలో 20 దొంగ పర్మిట్లను, 6తులాలు నల్లమందును పట్టుకొని, కేసు దర్యాప్తును పోలీసు వారికి అప్పగించినారని రూఢీవార్త. ఈ సందర్భంలో సదరు నల్లమందును, పర్మిట్లను, త్రాసును పట్టడానికి పరుగెత్త బోవుచున్న వి.కృష్ణారావు అరెస్ట్ కాబడినట్లు, దొరస్వామి పరారీయైనట్లు తెలుస్తూ వున్నది.

- విమర్శకుడు

నెల్లూరుసంగతులు

4వ పేజీ కొరవ

విశ్వవిద్యాలయం నెల్లూరు కో ఆర్డినేటర్ ఎం.రవీంద్రకుమార్‌రెడ్డి.

భూకంప బాధితులకు డ్రైవర్ల వితాళం

గుజరాత్ భూకంప బాధితులకు జిల్లా ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల సంఘం ఐదువేల రూపాయల వితాళాన్ని అందించింది. అసోసియేషన్ అధ్యక్షుడు బాబూరావు, కార్యదర్శి కొండలరావు 15తేది జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలసి అందించారు.

గోమతి స్కూల్ క్రీడోత్సవం

గోమతి స్కూల్ మూడవ వార్షిక క్రీడోత్సవాలు 22తేది గోమతి స్కూల్‌లో అట్టహాసంగా జరిగాయి. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆధునిక ప్రపంచంలో పోటితత్వం ఎక్కువై పోయింది. పోటి తత్వానికి అనుగుణ్యంగా పిల్లలను తయారు చేస్తున్న గోమతి స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. జిల్లా క్రీడాభివృద్ది అధికారి ఆర్.సత్యనారాయణ, స్కూల్ కరస్పాండెంట్ అరుణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లయ సాంస్కృతిక కార్యక్రమం

నెల్లూరులోని లయ కళా నిలయం ద్వితీయ సాంస్కృతిక కార్యక్రమాలు టౌన్‌హాల్‌లో 20తేది ఘనంగా జరిగాయి. జిల్లా జైలు సూపరింటెండెంట్ టి.అనంతరావు, డిపిఆర్వో వెంకటరత్నం, జనహిత కార్యదర్శి వేదాంతం సంగమేశ్వరశాస్త్రి, లెక్చరర్ ఖలీల్ బాషా, సినీనటి కుమారి సఖి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా రంగస్థల నటుడు బడబాగ్ని ఆంజనేయరాజును, డిపిఆర్వో వెంకటరత్నం సన్మానించారు. ఎన్.ఆర్. కరెంట్ ఇంద్రజాల ప్రదర్శన, మేడమ్ క్లీన్ అండ్ గ్రీనమ్మ నాటికను ఈ సందర్భంగా ప్రదర్శించారు. నిర్వాహకులు అట్టహాస ఏర్పాట్లు చేసినా వేదిక నిర్వహణ గందరగోళంగా తయారయ్యింది.

టాక్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ పబ్లిక్ టాక్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా టి.వెంకట నర్సయ్య, ఉపాధ్యక్షునిగా పి.మోహన్‌రావు, కార్యదర్శిగా ఎం.బుజ్జయ్య, సహకార్యదర్శిగా ఎస్.ఆర్. ఆరిఫ్, కోశాధికారిగా ఎ.శంకరయ్యలను ఎన్నుకొన్నారు. కార్యవర్గ సభ్యులుగా షేక్.బాష, కె.రామయ్య, పి.చినవెంకయ్య, పి.పెదబాబును ఎంపిక చేసుకొన్నారు.

భూకంప బాధితులకు లయన్స్ క్లబ్ వితాళం

గుజరాత్ భూకంప బాధితులకు లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు 12,250 రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ వితాళాన్ని లయన్స్ జిల్లా గవర్నర్ అనంతపురం కార్యాలయం ద్వారా గుజరాత్ భూకంప బాధితుల సహాయ నిధికి పంపినట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఐ.తిదయభాస్కరరావు, కార్యదర్శి ఎవిఆర్. మోహన్‌రావు చెప్పారు.

ప్రమోషన్‌లు

4వ పేజీ కొరవ

బాధ్యత నుండి తప్పుకోవడాన్ని వివేకానందరెడ్డి తప్పు పట్టారు. దీనికి ఆరోగ్య మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ సమాధానమిస్తూ ప్రభుత్వ ఆస్పత్రులను ప్రైవేటీపరం చేయడం లేదన్నప్పుడు కాంగ్రెస్ సభ్యులు అడ్డుకొన్నారు.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

స్తాడు. ఆ బాధతోనే మురారి, వసుంధరను తీసుకొని తన ఊరు వస్తాడు. తనకు గాయమైన విషయం కప్పిపుచ్చి దేవి విగ్రహాన్ని చేతుల్లో వుంచుకొని ఊరేగిస్తాడు. ఆ సమయంలో వసుంధర అన్న వచ్చి మురారి తలమీద కర్రతో కొట్టాడు. రక్తం చిందుతుంది. మురారి స్పృహ కోల్పోతాడు. వెంటనే డాక్టర్ను పిలిపించి వైద్యం చేయిస్తారు. శబరి తన పని పూర్తయినట్టు నదిలో మునిగి చనిపోతుంది. కొంత సేపటికి మురారి లేచి కూర్చుంటాడు. అందరూ సంతోషిస్తారు. మురారి, వసుంధరల పెళ్లి జరుగుతుంది.

మురారి బ్రతికేందుకు దేవిపూజా బలమా లేక వైద్య నైపుణ్యమా! ఏదీ తేల్చకుండా దర్శకుడు కృష్ణవంశీ రెండూ చూపించాడు. అంటే మనిషి బాగోగులకు దైవ బలం, వైద్య శక్తి రెండూ అవసరమని దర్శకుని ఉద్దేశ్యంలా వుంది. మూడున్నర గంటల కాలంలో సాగిన చిత్రంలో గంట కాలం దేవీ పూజలకు కేటాయించబడింది. రెండు గంటల కాలం మురారి, వసుంధరల ప్రేమ అంకురానికి, అది విస్తరించటానికి, పెళ్లికి దారి తియ్యటానికి వినియోగించబడింది. మిగతా అరగంట మురారిని చావుగండం నుంచి తప్పించే పూజలకు, వైద్యానికి సద్వినియోగం చెయ్యబడింది. దేవి పూజలు, మురారి ప్రేమ కలాపాలు అతిగా చూపబడ్డాయి. అనవసరంగా చిత్రం సాగదియ్యబడింది. మురారి బలాబలాలు చూపేందుకు నాగుపామును పట్టుకోవటం, ఏనుగును ఆడించటం, ముష్టిఘాతంతో పది మందిని ఒకేసారి నేలకరిపించటం మామూలు ధోరణిలో సాగాయి.

మహేష్ బాబు చలాకీగా నటించాడు. వసుంధర పాత్రధారణి శృంగారం ఒలకబోసింది. సత్యనారాయణ, గొల్లపూడి వగైరాలు బాగా నటించారు. శోభన్ మాటలు పర్వాలేదు. రాంప్రసాద్ కెమరా పర్వాలేదు. మణిశర్మ ఆర్కెస్ట్రా అదర గొట్టింది. అయినా పర్వాలేదు. పాటలూ పర్వాలేదు.

బొమ్మలు

9వ పేజీ కొరవ

కరీనా కాస్తా తప్పుకొంది. అప్పుడు ఎంటర్ అయ్యింది అమీషాపటేల్. ఈ చిత్రం హిట్‌తో రజను చిత్రాల్లో బిగ్ అయిపోయింది. మరొక హిట్ చిత్రం యే జిందగీ కా సఫర్ చిత్రంలో కూడా అమీషాకు ఛాన్స్ యాదృచ్ఛికంగానే లభించిందట. అసలు ఈ సినిమాలో హీరోయిన్‌గా జూహీచావ్లా నటించాల్సిందట. వివాహం, ఆ తర్వాత గర్భం కారణాలతో జూహీ ఈ చిత్రం నుంచి తప్పుకోవటంతో ఆ ఛాన్స్ అమీషాకు లభించింది. ఎవరైన హీరోయిన్లు సినిమాల్లోంచి తప్పుకొంటే వెంటనే ఆ వేషాలను అమీషా ఒప్పుకొంటూ బాలీవుడ్‌లో దూసుకపోతోంది.

సినిమా

9వ పేజీ కొరవ

కూడా. ఆ తర్వాత ఆర్టిస్టుగా నన్ను నేను నిరూపించుకొనే క్యారక్టర్లు చేయాలనే కోరిక కలిగింది. అదే కొన్ని చిత్రాల ద్వారా కొంత వరకు తీరింది. అయితే పూర్తి కాలేదు. ఇప్పుడు నాకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు కావాలని కోరుకొంటున్నాను. ఒక లక్ష్యాన్ని చేరిన తర్వాత మరో లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి. అలా ఎప్పటికప్పుడు లక్ష్యాలను చేరుతూ పోవడం వల్ల పొందే ఆనందం ఎంతో థ్రిల్లింగ్‌గా వుంటుంది. అంతే కాకుండా వృత్తిలో వున్నత స్థాయిని పొందే అవకాశం కూడా వుంటుందని వివరించింది.

సణుగుడు

2వ పేజీ కొరవ

వ్యాధి విస్తరించి పోతున్నది. టౌన్‌లోని ఆస్పత్రులలో డయేరియా రోగగ్రస్తుల సంఖ్య వందల్లో వుంది. ఒక్క అధికారి ఆ సమస్యను పట్టించుకోవడం లేదు. కలెక్టర్ గారికి పక్షులు ముఖ్యమా లేక మనుషుల ప్రాణాలు ముఖ్యమా?

ఈ జాతర కోసం తన అధికార దర్పం ప్రదర్శించి చందాలు దండారాయన. జిల్లాలోని సంపన్నులకు, వ్యాపారులకు, విద్యా సంస్థల అధినేతలకు ఫోన్లు చేసి, తానే స్వయంగా వారితో మాట్లాడి మరీ విరాళాలు సేకరించారు. చిన్న మొత్తాలు కూడా కాదు; లక్షల్లో వున్నాయవి. ఎవరెవరు ఎంతెంత ఇవ్వాలో తానే లిస్టు వ్రాసి చదివాడు. దండిన డబ్బు ఎంత, పెట్టిన ఖర్చు ఎంత అన్న మీమాంస అటుంచితే - అసలు కలెక్టర్ చందాలు దండేది ఎక్కడి పద్దతి? ఎవరిచ్చారాయనకా అధికారం? కలెక్టరే దండకాలు ప్రారంభిస్తే - క్రింది అధికారులు ఆ అవకాశం వదలి పెడతారా? ఎక్కడకు దారితీస్తుందది? ఒక్కొక్క అధికారి తన మనసుకు నచ్చిన కార్యక్రమం చేపట్టడానికి ఇట్లా వీధుల్లో పడి దండకాలు మొదలుపెడితే - నివారించే నైతికత్వం కలెక్టర్‌లో మిగులుతుందా? దండిన డబ్బుకు లెక్క చెప్పగలరా ఆయన? అడిగేవారు వుండరని ఆటలాడితే ఎట్లా?

గత పదేళ్ల నుంచి నెల్లూరు జిల్లాలో అధికార యంత్రాంగం భ్రష్టుపట్టి పోయిందని, దాన్ని సరిదిద్దడానికి తాను సంస్కరణలు చేపట్టి నిద్రాహారాలు మాని పనిచేస్తుంటే సహించలేక విమర్శిస్తున్నారని 'అక్కసు వెళ్లగక్కుతున్నా'రాయన. ఎంత పొరపాటు అభిప్రాయం? గత పదేళ్లలో నెల్లూరు జిల్లా ఉత్తమోత్తమ కలెక్టర్లను చూసింది. కొప్పుల రాజుగారు పనిచేసింది ఈ కాలంలోనే. ఆయన ఈ జిల్లాకు చేసిన మేలు ఏమిటో ఒక్కసారి విచారించుకొంటే తాను సంస్కరణలు చేపడుతున్నానని అనడానికి సాహసించరు



గుజరాత్ భూకంప బాధితులకు ఏసి కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు గయాబుద్దీన్ నేతృత్వంలో 50 వేలు వసూలుచేసి జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు అందజేస్తున్న దృశ్యం.

ప్రవీణ్‌కుమార్ గారు. వందలాది గ్రామాలలో లక్షలాది మంది పేద, బలహీన వర్గాలలో అత్యద్భుతమైన సాంఘిక చైతన్యం తెచ్చిన వ్యక్తి రాజా. ఆయన నిర్వహించిన అక్షరదీపం, మద్యపాన నిషేధ ఉద్యమాలు జిల్లా చరిత్రలో సువర్ణాక్షర లిఖితాలు. ఆయనలో ఒక ఐఎఎస్ అధికారిని కాక, ఒక సంఘ సంస్కర్తను దర్శించింది ఈ జిల్లా ప్రజానీకం! ఆ తర్వాత ఎం.సాంబశివ రావు గారు సైతం ఆదర్శప్రాయమైన పరిపాలన అందించారు. ఈ రోజు యావత్ దేశం అనుసరిస్తున్న "పొదుపులక్ష్మి" పథకాన్ని ఒక ఉద్యమం వలె నడిపించారాయన; మద్యపాన నిషేధాన్ని అమలు చేయడంలో, దానికోసం పోరాడే వారికి నైతిక మద్దతు ఇవ్వడంలో సాంబశివ రావు చూపిన శ్రద్ధ, పట్టుదల అభినందనీయమైనవి. వందాలు దండి, అధికారాన్ని దుర్వినియోగం చేసి ఈ ఘనతను సాధించలేదు వారు; చిత్తశుద్ధి, నిజాయితీ, దృఢ సంకల్పం, సంఘ సేవాభిలాషలతో తమ లక్ష్యం సాధించారు. వారు నెలకొల్పిన సత్సాంప్రదాయాలను పాటించ వలసింది పోయి, గత పదేళ్లలో జిల్లా భ్రష్టు పట్టిందని వ్యాఖ్యానించారంటే - కలెక్టర్ గారి ఆలోచనా తీరు ఎట్లున్నదో అర్థం చేసుకోవచ్చు.

ప్రవీణ్ కుమార్ గారికి రెవిన్యూ వ్యవస్థ పట్ల, తన విధుల పట్ల బొత్తిగా అవగాహన వున్నట్లు లేదు. ధాన్యం అమ్మకాలపై ఆంక్షలు తొలగించాలని కేంద్ర ప్రభుత్వస్థాయిలో నిర్ణయాలు జరుగుతుంటే - "నా అనుమతి లేకుండా జిల్లాలో ఎవరూ ధాన్యం అమ్మకూడదు, కొనకూడదు" అని ఉత్తర్వు చేశారాయన. మతి వుండే చేసే పనేనా ఇది? కలెక్టర్ గారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఎఫ్‌సిఐ అధికారులు, రైస్‌మిల్లర్లు - రైతులను ఏడ్పించి చంపుతున్నారు. తుగ్లక్ పరిపాలనను తలపింప చేస్తున్నదిది.

పుట్టుకతో ఎవరూ సర్వజ్ఞులు కారు. ప్రవీణ్‌కుమార్ గారికి రెవిన్యూ పాలనపై అవగాహన, అనుభవం లేకుంటే తెలిసిన వారిని అడిగి తెలుసుకోవాలి తప్ప ఇటువంటి అమాయకపు నిర్ణయాలు తీసుకొంటే ఎట్లా? కలెక్టర్ గారిపై పత్రికలో విమర్శ వచ్చిందంటే - ఆయనపై వ్యక్తిగత కక్షతోనో లేక వ్యక్తిత్వాన్ని కించపరచడానికో చేసింది కాదు. తన తప్పు తాను తెలుసుకొని సరిదిద్దుకొనే అవకాశం కల్పించడానికే విమర్శలు. వాటిపై కన్నెర్ర చేసి లాభం లేదు; కళ్లు తెరుచుకోగల్గితేనే మేలు!

సిఆర్‌పిసి చట్టాలు, అధికార దర్పాలు జమీన్‌రైతు కలానికి ఎంత మాత్రం బెదురు పెట్టలేవు; ఆలోచనలు మానుకోండి!

ఖాళీస్థలం అమ్మబడును

నెల్లూరు టౌన్, వేదాయపాళెం సెంటర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ దగ్గర 120 అంకణాల ఖాళీస్థలం, అన్ని నిర్మాణాలకు అనుకూలమైనది అమ్మబడును. వివరాలకు సంప్రదించండి.

ఫోన్: 333819

ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు, నెల్లూరు

వారంటు దరఖాస్తు నం.54/1994
అసలు దావా నం. 62/1991

ఆంధ్రాబ్యాంకు - పిటీషనరు

Vs.

పోకూరి హైమావతమ్మ - రెస్పాండెంటు

రెస్పాండెంటు తాలూకు యీ దిగువ కనుపరచిన ఆస్తిని 29.3.2001 తేది ఉదయం 10 గంటలకు కోర్టువారి వలన కోర్టులో వేలము వేయబడును.

I. నెల్లూరు మునిసిపాలిటీ, రామినగర్, డోర్ నం.20రు పాత పంచాయితీ బ్లాకు నం.24రు, తూర్పు : రోడ్డు, దక్షిణము యిమ్మడిశెట్టి రాధాకృష్ణయ్య యిల్లు ఈ యిల్లు మధ్య 2'3" వెడల్పు గల పుమ్మడి దారి, పడమర : మాచవోలు అబిశేషయ్య యిల్లు ఈ యిల్లు ఉమ్మడి ప్రహరీ గోడ, ఉత్తరం : వాకా వెంకటసుబ్బయ్య యిల్లు యీ హద్దులలోని 7 అంకణములు 42 చ.అడుగులు లేక 50.30 చమీ. స్థలము సుమారు 6 అంకణములు లేక 400.134 చమీ. మిద్దె యిల్లు.

డిక్రీదారు విలువ రూ.80,000లు, అమీనా విలువ రూ.2,35,000లు

II. నెల్లూరు తాలూకా, గూడూరు సబ్ రిజిస్ట్రీలో చేరిన అనవల్లిపాడు గ్రామములోని

(a) సర్వే నం.76రు యు95.91ట్లలో యు 3.00 లేక 1.214 హెక్టార్లకు హద్దులు: తూర్పు : గ్రామసముదాయపు భూమి, దక్షిణము: చెల్లపు సరస్వతమ్మ భూమి పడమర : డొంక, ఉత్తరము: —

డిక్రీదారు విలువ రూ.21,000లు
అమీనా విలువ రూ.30,000లు

(b) సర్వే నం.1రు, యు42.90, సర్వే నం.2రు యు 21.92ట్లు, కుల్లు యు64.82ట్లలో యు4.00ట్లు లేక 1.618 హెక్టార్లు భూమికి హద్దులు: తూర్పు: నాయుడుపాళెం రైతుల భూమి, దక్షిణము: ఇమ్మలమడుగు శ్రీరామచంద్ర వగైరాల భూమి, పడమర : అనవల్లిపాడు గ్రామ సముదాయ భూమి, ఉత్తరం : రాజా వీరాజాతము భూమి

డిక్రీదారు విలువ రూ.28,000లు, అమీనా విలువ రూ.40,000లు

యం.వి. శేషారెడ్డి
పిటీషనరుగారి వకీలు

Registered : RN 1156 / 57

No. A.P. / VJA / 52 / 8 / 2000

ఎస్పీ ఇంటర్వ్యూ

2వ పేజీ తరువ

'ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ'గా పంపారు. నక్సలైట్ల సమస్య తీవ్రంగా వున్న రోజులవి; దళాలను నిర్మూలించడమే "స్పెషల్ డ్యూటీ"! ఎన్‌కౌంటర్‌లతో అల్లాడి పోయింది మెదక్‌జిల్లా! దానితో పీపుల్స్ వార్ తమ హిట్ లిస్ట్‌లో ఆయనకు ప్రముఖ స్థానం కల్పించింది. దాని ఫలితమే - ఈ విస్తృత బందోబస్తు! తన ప్రాణాలకు ముప్పు అని తెలిసినా లెక్కించకుండా ప్రభుత్వం చెప్పిన కర్తవ్యాన్ని నెరవేర్చడంలోనే ఆయన వ్యక్తిత్వం అర్థమై పోతున్నది కదా! నక్సలైట్ల ప్రాంతాలలో వుండడం క్షేమకరం కాదని భావించి ప్రభుత్వమే ఆయన్ను కమాండెంట్‌గా పంపేసింది; ఎస్పీగా తొలి పోస్టింగ్ నెల్లూరులో లభించింది.

నెల్లూరు తనకెంతో సంతృప్తినిచ్చిందంటున్నారాయన. "ఇక్కడ పెద్దగా శాంతి భద్రతల సమస్యలు లేవు; జిల్లా వ్యవహారాలపై చాలా త్వరగా అవగాహన వచ్చింది; సమస్యలు గుర్తించాను. దొంగతనాలు, నేరాలు అదుపు చేయడం ప్రధాన బాధ్యతగా నిర్ణయించుకొన్నాను. పోలీసు పని తీరులో ప్రొఫెషనల్ దృక్పథం తేవాలన్నది నా సంకల్పం; ప్రతి స్టేషన్‌లో 15రోజులకొకసారి నేరాలు, చోరీలపై సమీక్ష జరపాలని చెప్తున్నాను. అది మంచి ఫలితం ఇచ్చింది. నేరస్తుల గురించిన సమాచారం సులభంగా లభిస్తున్నది. నేరాలు అదుపులోకి వచ్చాయి. ప్రజలు కూడా దొంగతనాలు జరిగినప్పుడు పోలీసుకు రిపోర్ట్ చేస్తున్నారు. క్రింది స్థాయి పోలీసులు కష్టపడి పనిచేసి, దొంగలను పట్టుకున్నప్పుడు డిఐజి ద్వారా రివార్డు లిప్పిస్తున్నాను. తడ, నాయుడుపేట ప్రాంతాల్లో బస్సు దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పట్టుకున్న పోలీసుల వ్యక్తిగత రికార్డులలో వారి కృషి ఎంటర్ చేయించాను. భవిష్యత్‌లో ప్రమోషన్లకు పనికి వస్తుందది!

చాలా సంవత్సరాలుగా మిస్టరీలుగా వుండిపోయిన కేసులు పరిష్కరించాము. బుచ్చిలో తల్లీ కొడుకు, నెల్లూరు వృద్ధ దంపతులు, అల్లూరు పెట్రోలు బంకు, బసవాయపాళెం హత్య కేసుల పరిష్కారమైనాయి. వరికుంటపాడు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు హత్య కేసు ఒక్కటే అంతు చిక్కడం లేదు. చాలా కాలం గడిచి పోవడంతో క్లూలు మాయమైనాయి. అయినా పదలి పెట్టడం లేదు; ప్రయత్నం జరుగుతూ వుంది!

అవినీతికి, అలక్ష్యానికి అలవాటు పడిపోయిన క్రింది స్థాయి అధికారులతో సమస్యలు రావడం లేదా అని అడిగితే-

మొదట్లో కొంత ప్రతిఘటన తప్పదని నాకు తెలుసు. ప్రతి పోలీసు చట్ట ప్రకారం చేయవలసిన పని మాత్రమే చేయమని నేను కోరుతున్నాను. తప్పులు చేయవద్దని చెప్తున్నాను. ప్రతి నెలా ప్రతి అధికారి పనితీరు సమీక్షిస్తున్నాను; అవినీతి మొత్తం అంతం చేయగలవన్న భ్రమలు నాలో లేవు. కాని నా శక్తివంచన లేకుండా నియంత్రించడానికి మాత్రం ప్రయత్నం మానము. పోలీసులలో అందరూ అవినీతిపరులు కారు; దొంగలతో కాదు. నికాయితీగా వ్యవహరిస్తే, కష్టపడి పనిచేసి ఫలితం సాధిస్తే కలిగే ఆత్మ సంతృప్తి - అందరికంటే ఇప్పటి వరకు నాకెవరితోనూ ఇబ్బంది ఎదురు కాలేదు. నిక్కచ్చిగా పనిచేయాలనే సంకల్పంతో వచ్చానిక్కడికి; అందులో రాజీపడే ప్రసక్తే లేదు. నా పనితీరు నచ్చని నేతలెవరైనా వుంటే నన్ను ఎప్పుడైనా బదలీ చేసుకోవచ్చు. సంతోషంగా వెళ్లిపోతానే తప్ప, బదలీకి భయపడి సర్దుకపోయే పరిస్థితే తలెత్తదు. నాకు ఎక్కడ ఏ పోస్టింగ్ ఇచ్చినా, ఎన్ని బదలీలు చేసినా - నా పనితీరు మారదు. నిజాయితీ వదలను; నిర్మొగమాటం వీడను; నిర్భీతిని విడవను - అన్నారు ఎస్పీ గారు!

ఇంకొక మాట కూడా చెప్పారాయన - నెల్లూరుకు వచ్చే ముందు కొందరు స్నేహితులు హెచ్చరించారు; ఇక్కడి వారు పిటిషన్‌దారులని, ఏటికి మాటికి సమస్యలు సృష్టిస్తారని! కాని మంచి పని చేసినప్పుడు నెల్లూరు పౌరులు నాకు ఇస్తున్న ప్రోత్సాహం చూస్తుంటే ఆనందం కల్గుతున్నది! ఇటువంటి సహృదయం కల్గిన జనం



గుజరాత్ భూకంప బాధితులకు మందులు అందజేస్తున్న మాగుంట పార్వతమ్మ

మధ్య విధి నిర్వహణ చేసే అవకాశం కల్గినందుకు ఎంతో సంతృప్తిగా వుంది!

ఎస్పీగారి ఇంటర్వ్యూ చాలా సుదీర్ఘంగా వుంది; గ్రీన్‌గ్లోరి వంటి దగాకోరు పథకాలలో జిల్లా పోలీసు అధికారుల పాత్ర నుంచి, తన ప్రేమ వివాహం వరకు చాలా సంగతులు చెప్పారాయన. స్థలం కొరత - పైవారం ముచ్చటించుకుందాం వాటిని!

* * *

